పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 101 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 13-7-2026 పేజీలు 12 వెల 5/-

# నేడు దేవాదులకు సీఎం

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులతో కలిసి పరిశీలన**
**భూసేకరణ, ఇతర అంశాలపై అక్కడే సమీక్ష**
**తర్వాత హైదరాబాద్‌లో రాష్ట్ర ఎంపీలతో భేటీ**
**అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులకు ఆహ్వానం**
**రాష్టానికి అందాల్సిన నిధులు, ప్రాజెక్టుల**
**అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తే అంశంపై చర్చ**
**కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ!**



**హైదరాబాద్, జూలై 12 మీడియా టుడే**
దేవాదుల ప్రాజెక్టు పురోగతి, నీటి విడుదల, ఇంకా చేపట్టాల్సిన పనులను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రాజెక్టు పర్యటనకు వెళుతున్నారు. ఆయనతో పాటుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర శాఖల మంత్రులు పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, సీతక్క కూడా వెళ్లనున్నారు. ఆదివారం సీఎం నివాసంలో జరిగిన భేటీలో దేవాదుల పరిశీలన, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బీఆర్ఎస్ నేతల విమర్శలు, కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా సోమవారం దేవాదులకు వెళ్లాలని నిర్ణయించారు. ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం రిజర్వాయర్లను నింపే కార్యక్రమం జరుగుతోంది. ఈ నెల 18 కల్లా ప్రాజెక్టు కింద ఉన్న అన్ని రిజర్వాయర్లను నింపాలని సాగునీటి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఆ కార్యక్రమం పురోగతితోపాటు దేవాదుల పంపుహౌస్, ఇన్‌టేక్ వెల్ పనుల పురోగతిని, నీటి తరలింపు సామర్థ్యాన్ని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పరిశీలిస్తారు. అలాగే ఏఐబీపీ పథకం కింద నడుస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపైనా అక్కడే సమీక్ష నిర్వహించనున్నారు. దేవాదుల పర్యటన అనంతరం సీఎం, మంత్రులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

**తెలంగాణ ఎంపీలతో ప్రత్యేక భేటీ**
ఈ నెల 20 నుంచి పార్లమెంటు వానాకాల సమావేశాలు మొదలవుతున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలతో భేటీ ఏర్పాటు చేశారు. దేవాదుల నుంచి తిరిగి వచ్చాక ప్రజాభవన్‌లో నిర్వహించే సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారు. దీనికి కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు, బీజేపీ, ఎంఐఎం లోక్‌సభ సభ్యులను, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులను ఆహ్వానించారు. భేటీలో వివిధ ప్రాజెక్టులు, కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలను ఎంపీలకు అందిస్తారు. నిధుల సాధనకు కార్యాచరణపై చర్చిస్తారు. ఈ సమావేశం అనంతరం భట్టి నివాసంలో కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్, భట్టి ప్రత్యేకంగా డిన్నర్ భేటీ నిర్వహించనున్నారు. ఏయే ఎంపీలు, ఏయే అంశాలపై పార్లమెంటులో మాట్లాడాలనే దానిపై దిశానిర్దేశం చేయనున్నారు.

‘కాళేశ్వరం’ పునరుద్ధరణలో

# సర్కారు విఫలం

**ఎన్‌డీఎస్ఏ సిఫారసులను అమలు చేయలేదేం?**
**కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరడం లేదేం?**
**సీఎంకు బహిరంగ లేఖలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రశ్న**



**హైదరాబాద్, జూలై 12 మీడియా టుడే**
కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండు న్నరేళ్లు గడచిపోయినా జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ ) సిఫారసులను ఎందుకు అమలు చేయలేదని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో ప్రశ్నించారు. ఆ సిఫారసులను అమలు చేయకపోవడం వల్లే సాగు, తాగునీటి సంక్షోభం ఏర్పడిందన్నారు. ప్రాజెక్టు జియోటెక్నికల్, జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్, హైడ్రాలిక్ డిజైన్ పరీక్షలు నిర్వహించాలని రెండేళ్ల కిందట ఎన్‌డీఎస్ఏ సిఫారసు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే మూడు బ్యారేజీలను వినియోగించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి పునరుద్ధరించడం పోయి సీఎం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. విజిలెన్స్ కమిషన్, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కుమ్మక్కవడం వల్లే ఆయా కమిషన్ల సిఫారసులను అమలు చేయడం లేదని ఆరోపించారు. విజిలెన్స్ కమిషన్ సిఫారసులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్‌డీఎస్ఏ , సీడబ్ల్యూసీ వంటి సంస్థలు ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా సాంకేతిక అంశాలపై మాత్రమే దిశానిర్దేశం చేస్తాయని వివరించారు. సీఎం రేవంత్ మాత్రం మొత్తం ప్రాజెక్టు పునరుద్ధరణ బాధ్యత ఎన్‌డీఎస్ఏ పై నెట్టివేసేలా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమేనని విమర్శించారు. ‘బ్యారేజీలకు ప్రమాదం తలెత్తకుండా ఉండాలంటే గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్‌డీఎస్ఏ సూచించింది.

## చిల్లర లేకుంటే.. బస్సు దిగిపోండి!

**కర్ణాటక రవాణా మంత్రి సురేశ్‌నే దింపేసిన కండక్టర్**



**బెంగళూరు, జూలై 12 మీడియా టుడే**
బస్సు ప్రయాణాల్లో రోజువారీగా ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించేందుకు కర్ణాటక రవాణా మంత్రి భైరతి సురేశ్ ఓ సాధారణ ప్రయాణికుడి అవతారం ఎత్తారు. శనివారం రాత్రి బెంగళూరులో వెంట కాన్వాయ్, గన్‌మెన్లు, అధికారులు ఎవరూ లేకుండా, మాస్కు ధరించి.. పలు బస్సుల్లో ప్రయాణించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 10కి పైగా బీఎంటీసీ బస్సుల్లో, వివిధ మార్గాల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఓ బస్సు ఎక్కిన మంత్రి.. భూపసంద్ర నుంచి హెబ్బాళకు రెండు టికెట్లు ఇవ్వాలని కండక్టర్‌కు రూ.100 నోటు ఇచ్చారు. కండక్టర్ రూ.12 చిల్లర ఇవ్వాలని అడిగాడు. చిల్లర లేదని మంత్రి చెప్పగా.. టికెట్‌కు సరిపడా చిల్లర లేకుంటే, బస్సు దిగాలని గట్టిగానే చెప్పాడు. దీంతో మంత్రి బస్సు దిగిపోయారు. సదరు కండక్టర్, డ్రైవర్లను సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

## 117 స్థానాలతో మళ్లీ అధికారంలోకి వస్తాం

**ఎక్కడెక్కడ గెలుస్తామో గుర్తించాం.. ఆలస్యమైనా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం**
**బీఆర్ఎస్ భవిష్యత్తు లేదు: మంత్రి కోమటిరెడ్డి**



**నార్కట్‌పల్లి, యాదాద్రి, జూలై 12 మీడియా టుడే**
రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో 117 నియోజకవర్గాల్లో విజయం సాధించి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తిరిగి అధికారంలోకి వస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఎక్కడెక్కడ గెలుస్తామో గుర్తించామని తెలిపారు. కేంద్ర పథకం ‘సేతుబం?ధన్’ కింద రూ.76 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులతో తెలంగాణలోనే తొలిసారిగా.. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్మించనున్న ఆర్‌వోబీకి ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎ?సకి గతమే తప్ప భవిష్యత్తు ఉండదన్నారు. ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో 30నుంచి 40 స్థానాలకే పరిమితమవు తుందన్నారు. పునర్విభజనతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో ఆరు వరకు నియోజకవర్గాలు పెరుగుతాయన్నారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో హ్యామ్ పథకంలో ప్యాకేజీ-1 రూ.339.59 కోట్లు, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి వద్ద ప్యాకేజీ-2లో 358.18 కోట్లతో రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశా రు. ఇవి పూర్తయితే నకిరేకల్, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. హామీల అమలులో జాప్యం జరిగినా, అన్నిటినీ తీరుస్తున్నామన్నారు. కేసీఆర్ రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టినా ఆలేరు, భువనగిరికి రెండు కాల్వలు తవ్వలేదన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు తాను కొట్లాడి మంత్రి పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కాగా, యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో నాయకులు, ప్రజాప్రతినిధులు క్రేన్ సాయంతో భారీ గజమాలను తెచ్చి మంత్రికి స్వాగతంపలికేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో క్రేన్ నుంచి గజమాల ఆకస్మికంగా తెగిపడింది. త్రుటిలో ప్రమాదం తప్పింది.

15వ రోజుకు చేరిన

## వాంగ్‌చుక్ నిరాహార దీక్ష

**ఆయన ఆరోగ్యం మరింత క్షీణించిందన్న వైద్యులు**



**ఢిల్లీ, జూలై 12: మీడియా టుడే**
పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు ఆదివారంతో 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరసనల్లో భాగంగా ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 15వ రోజుకు చేరడంతో, ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినట్లు వైద్యులు తెలిపారు. వైద్యుల నివేదిక ప్రకారం.. వాంగ్‌చుక్ రక్తపోటు (బీపీ) తీవ్రంగా పడిపోయింది. దీక్ష ప్రారంభమైనప్పటి నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆయన 7.8 కిలోల బరువు తగ్గారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. వాంగ్‌చుక్‌తో పాటు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎ?సఏ) ప్రతినిధులు కూడా ఈ దీక్షలో పాల్గొన్నారు. జూలై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా పార్లమెంట్ మార్చ్ నిర్వహించనున్నట్లు నిరసనకారులు ప్రకటించారు.

సీఎం, టీపీసీసీ చీఫ్ తర్వాత..

# నేనే నంబర్ త్రీ..!

**మా డాడీ ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా**
**రాహుల్ గాంధీకే కాదు.. ఎవరికైనా చెప్పుకో !**
**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి తిట్ల దండకం**
**సోషల్ మీడియాలో శివచరణ్‌రెడ్డి ఆడియో వైరల్**




**మన్సూరాబాద్, జూలై 12 మీడియా టుడే**
‘రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తర్వాత నేనే నంబర్ త్రీ.. మా డాడీ ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా.. రాహుల్ గాంధీకి చెప్పుకుంటవా.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో..!’ అంటూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, ఆమె కుటుంబ సభ్యులపై తిట్లదండకం ఎత్తుకున్నారు. ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు నేరుగా ఫోన్ చేసి శివచరణ్ రెడ్డి బెదిరించినట్లుగా ఉన్న ఓ కాల్ రికార్డింగ్ ఆడియో ఆదివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలిగా నియమితులైన ఈశ్వరమ్మ శనివారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆమె మద్దతుదారులు ఎల్బీనగర్ నియోజకవర్గ పరిసరాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీల్లో తన తండ్రి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఫొటో ఎందుకు పెట్టలేదంటూ శివచరణ్‌రెడ్డి.. ఆమె కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘ముప్పై ఏళ్లుగా పార్టీ జెండా మోస్తూ వస్తున్న నా తండ్రి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా.. ఫ్లెక్సీ డిజైన్‌లో బీఆర్ఎస్‌కు చెందిన ఓ యువ నాయకుడి హస్తం ఉంది. పూటకో పార్టీ మారే మీరు మా తండ్రి ఫొటో పెట్టకుండా అవమానిస్తారా..? నేను చిన్నపిల్లగాడిలా కనిపిస్తున్నానేమో.. రాష్ట్రంలో నేను నంబర్ త్రీ.. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తర్వాత నేనే పెద్ద.. ఈ విషయంలో మల్‌రెడ్డి రాంరెడ్డి, మధు యాష్కీలకే కాదు రాహుల్ గాంధీకి చెప్పుకున్నా ఏమీ కాదు..’ అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాగా, వైటీడీ ట్రస్టు బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మయాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ శివచరణ్‌రెడ్డిపై యాదవ సంఘం సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ యాదవ్‌కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

తొలగింపు కాదు..

## సస్పెన్షనే!

**‘అరెస్టయిన ప్రధాని, సీఎంలపై వేటు’ బిల్లులో జేపీసీ కీలక మార్పులు**
**శాశ్వత ఉద్వాసన ఉండదు..**
**30 రోజుల్లో నిర్దోషులుగా విడుదలైతే ఆటోమేటిగ్గా తిరిగి పదవుల్లోకి**
**పార్లమెంటరీ కమిటీ సిఫారసులు**
**20 నుంచి పార్లమెంటు సమావేశాలు**




**న్యూఢిల్లీ, జూలై 12: మీడియా టుడే**
అవినీతికి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఓ కీలక బిల్లుపై ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో పార్లమెంటరీ సంయుక్త సంఘం(జేపీసీ) ఐదు ప్రధాన మార్పులు సూచించింది. తీవ్ర నేరాల ఆరోపణలతో ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రులు 30 రోజులకుపైగా నిర్బంధంలో ఉంటే.. వారు స్వచ్ఛందంగా రాజీనామా చేయకుంటే 31వ రోజు ఆటోమేటిగ్గా వారిపై తొలగింపు వేటు పడుతుందని కేంద్రం తీసుకొచ్చిన బిల్లును గత ఏడాది పార్లమెంటు సమావేశాల్లో విపక్ష ఇండీ కూటమి తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకే ఈ క్రూర బిల్లును తీసుకొచ్చారని ఆరోపించాయి. ప్రభుత్వ అధీనంలోని దర్యాప్తు సంస్థలు ఆయా నిబంధనలను దుర్వినియోగం చేసే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశాయి. బిల్లుపై అధ్యయనానికి ఏర్పాటుచేసిన జేపీసీలో భాగమయ్యేందుకు చాలా పార్టీలు నిరాకరించాయి కూడా. ఈ నేపథ్యంలో ప్రధాని, సీఎంలు, కేంద్ర మంత్రులను శాశ్వతంగా తొలగించడం అనే పదం స్థానంలో.. వారు ‘సస్పెన్షన్’లో ఉంటారన్న పదం చేర్చాలని పార్లమెంటరీ కమిటీ తాజాగా సిఫారసు చేసింది.

# హిట్లర్ తరహాలో రేవంత్ హంతక భాష

**నీళ్లడిగిన రైతులను రాయి కట్టుకొని దూకమంటారా?**
**పంటలకు మా రక్తం చల్లుతానంటారా?**
**సీఎంకు.. షాబాద్ నరహంతకుడికీ తేడా లేదు: హరీశ్**



**హైదరాబాద్,జూలై 12: మీడియా టుడే**
ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి జుగుప్సాకరంగా మాట్లాడటం ఎప్పుడూ చూడలేదని.. తనకు హిట్లర్ ఆదర్శమన్న రేవంత్‌రెడ్డి అదే తరహాలో హంతక భాష మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం మాటల్లో అబద్ధాలు, బూతులు, శాడిజం.. ఈ మూడు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నా యన్నారు. రైతులు సాగునీరు అడిగి తే.. దిగమను, రాయికట్టుకొని దూకమను అని మాటాడటం దుర్మార్గమని మండిపడ్డారు. నీళ్లివ్వాలని అడుగుతున్న బీఆర్ఎస్ నేతల రక్తాన్ని పంటలపై చల్లాలంటూ శాడిస్ట్‌లా మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్షాల రక్తం కావాలంటున్న రేవంత్‌రెడ్డికి.. షాబాద్‌లో ఆరుగురిని కిరాతకంగా చంపిన నరహంతకుడు రాజ్‌కుమార్‌కు పెద్దగా తేడా కనిపించడంలేదని వ్యాఖ్యానించారు. ‘నన్ను జైల్లో పెడితే మీ కసి తీరుతుంది అనుకుంటే.. మీరు నారక్తం అడిగినా, నన్ను జైల్లో వేసినా.. దానికి వంద శాతం సిద్ధంగా ఉన్నా’నని, పంతాలకుపోయి రైతుల పంటలను ఎండబెట్టొద్దన్నారు. తక్షణమే కన్నెపల్లి, దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో నడిపించి రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడాలని, ఆ క్రెడిట్ అంతా మీరే తీసుకోండని కోరారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీళ్లు ఆపితే భద్రాచలం మునిగిపోతుందనడం శుద్ధ అబద్ధమని పేర్కొన్నారు.

**హిల్ట్ పాలసీతో ఉద్యోగాలకు ఎసరు**
“రాష్ట్రంలో హిల్ట్ పాలసీ తీసుకురావడం వల్ల విలువైన పారిశ్రామిక భూములను అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పటాన్‌చెరు పారిశ్రామికవాడలో పనిచేస్తు న్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులుపడే అవకాశాలు ఉన్నాయి” అని హరీశ్‌రావు అన్నారు. ఆదివారం పటాన్‌చెరులో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని సీఎం రేవంత్ అమ్ముకున్నారని ఆరోపించారు.

## కిలోమీటరుకు 314 కోట్లు..!

**భారీగా పెరిగిపోతున్న**
**మెట్రో రైలు ఫేజ్-2 అంచనా వ్యయం**

**హైదరాబాద్ సిటీ, జూలై 12 మీడియా టుడే**
హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ నిర్మాణ అంచనా వ్యయం భారీగా పెరిగిపోతోంది. గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన డీపీఆర్ ప్రకారం ఒక కిలోమీటరు నిర్మాణానికి రూ.269.83 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ ఏడాది పంపిన డీపీఆర్ ప్రకారం కిలోమీటరుకు రూ.314 కోట్ల వరకు వెచ్చించాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రం సూచనల మేరకు డీపీఆర్‌లో చేసిన సవరణలు త్వరగా పూర్తి కాకుంటే ఈ అంచనా మరింత పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. రెండో దశలో పార్ట్-ఏ, పార్ట్-బీ కింద మొత్తం 8 కారిడార్లతో 162.5 కిలోమీటర్ల మేర ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఇందుకోసం కిలోమీటరుకు రూ.269.83 కోట్ల చొప్పున రూ.43,848 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ప్రాజెక్టును 50:50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. పార్ట్-ఏకు సంబంధించిన డీపీఆర్‌ను 2024 నవంబరు 4న, పార్ట్-బీ డీపీఆర్‌ను 2025 జూలైలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపింది.

మీడియా టుడే

సోమవారం, జూలై 13, 2026

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఐదు ఎకరాల విలువైన భూమి కేటాయింపు
- జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో అందరి సమిష్టి కృషి ఫలించింది
- తాత్కాలిక భవనంలో త్వరలోనే తరగతుల ప్రారంభానికి చర్యలు
- చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మంత్రి అడ్లూరి



జగిత్యాల మీడియా టుడే- జులై 12

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ నిర్వహించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని, భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో రాష్ట్ర ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు. ఈ భూమి కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు.విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ధర్మపురి నియోజక వర్గానికి కూడా మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు.నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, 1983లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ, విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు. ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 42,661 మంది బోధనా సిబ్బంది, సుమారు ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 37 పాఠశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు.కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన, అందుబాటు విద్యకు ప్రతీకలని పేర్కొంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైన్యం, వాయుసేన, నౌకాదళం, పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రాధాన్యతతో పాటు స్థానిక విద్యార్థులకు కూడా ప్రవేశాల్లో అవకాశం ఉంటుందని వివరించారు.రష్యా, నేపాల్, ఇరాన్ వంటి దేశాల్లో కూడా కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రోనాట్ రాకేష్ శర్మ, ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి, సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు.జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుతో పాటు జగిత్యాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ఎంపీ అరవింద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో సైనిక్ స్కూల్‌ను కూడా మంజూరు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినప్పటికీ, మిగిలిన సమయంలో ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థ జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అనంతరం శాశ్వత ప్రిన్సిపాల్ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఈ విద్యాసంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని చెప్పారు.వాలంతరీ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహజ వ్యవసాయంపై మళ్లీ పరిశోధనలు ప్రారంభించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. తెలంగాణను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ మోడల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలు, ఇతర సౌకర్యాల వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, చలగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూదన్ ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,




మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలో గల బడంగ్ పేట్ డివిజన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సహారా హాస్పిటల్ మరియు ధర్మశాస్త్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తద్వారా ముందస్తుగా మనకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే గుర్తించి సరైన విధంగా శస్త్ర చికిత్స తీసుకున్నట్లయితే జబ్బుల బారిన పడకుండా ఉంటామని అన్నారు. అదేవిధంగా రోజు వారి జీవితంలో వ్యాయామాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. సహారా హాస్పిటల్ మరియు ధర్మశాస్త్ర ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, నయన చారి, పెద్దబావి బాబు, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి, బద్దం రాము గౌడ్, భీమిడి చంద్రపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మీ. డా. ఎస్ నరేష్, బొక్క శ్రీను, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## అనురాగ్ జయంతి

మీడియా టుడే వలిగొండ జూలై ,: 12





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గ్రోమోర్ (ఫర్టిలేజర్) ఎరువులు మందులు విత్తనాల దుకాణంను ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం దుకాణంలో ఉన్న యూరియా, డిఏపి నిలువలతో పాటు ఇతర ఎరువుల నిలువలను దుకాణం యాజమానులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం దుకాణంలో ఉన్న యూరియా డిఏపి విలువలు ఎంత మేరకు నిల్వ ఉన్నదో అంత మేరకు రైతులకు విక్రయించారు దుకాణం యజమాని అడిగి తెలుసుకున్నారు. డీఏపీ యూరియాలను రైతులు నేరుగా దుకాణాలకు వచ్చి విక్రయం చేస్తున్నారా ఫర్టిలైజర్ యాప్ ద్వారా కొనుగోలు చేస్తున్నారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ లో ముందస్తుగా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే అందించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా చూడాలని దుకాణం యజమానులకు తెలిపారు. ఎరువులు విత్తనాల విక్రయాల విషయాలను పారదర్శక పాటించాలని జిల్లా కలెక్టర్ దుకాణం సూచించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు ఏ పంటను సాగు చేయడానికి ఎక్కువ శాతం విత్తనాలు కొనుగోలు చేశారు దుకాణం యజమానిని అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ ప్రభావం వలన ఏలినో ప్రభావంతో తక్కువ వర్ష ప్రభావం ఉన్నందున రైతులు వరి పంటకు బదులు ఇతర ప్రత్యామ్నాయ పంటలు వేయాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించాలని మండల వ్యవసాయ అధికారులకు తెలిపారు. రైతులు ఏరియా కోసం ఆన్లైన్లో మీసేవ ద్వారా నమోదు చేసుకోవాలని రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఏరియా డిఏపి నిలువలనూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కృత్రిమ కొరత లేదా అక్రమ నిలువలు చేయకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. ఈ కార్యక్రమంలో మండలతో తహసిల్దార్ జి. దశరథ వ్యవసాయ శాఖ అధికారిణి అంజనీ దేవి ఏఈఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుతోనే మనం గౌరవించబడుతున్నం

- ఓటు లేకపోతే మనుషులుగా చూడరని గుర్తించాలి - దళిత వాడకు పెద్దోళ్ళు వస్తున్నరంటే ఓటే కారణం
- ఒక్క ఓటు మిస్ కాకుండా చూసే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని జూలై 12 (మీడియా టుడే):

దేశంలో ఈనాడు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు గౌరవించబడుతున్నారంటే అందుకు ఓటుహక్కు కారణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఓటరు నమోదు ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమంలో బాగంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు ఓటు లేకపోతే ఇంకా 78ఏండ్లు అయినా మనుషులుగా చూడరనేది ప్రస్తుతం స్పష్టంగా కనబడుతోందన్నారు. ఇంకా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల్లో అవమానం, కన్నీరు, ఆకలి ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. సర్ కార్యక్రమం నియోజకవర్గంలో నత్తనడకనే సాగుతుందని, అధికారుల లెక్కల ప్రకారం కేవలం 25నుంచి 30శాతం వరకే ఫాంలు నింపినట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యంగా బలహీనవర్గాలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటు లేకపోతే మన వాడకు వచ్చే వారు ఉండదని, మన ముఖాలు చూసేవారు ఉండరనేది గమనించాలన్నారు. ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలని కొట్లాడి ఆహక్కు సాధించి మనకుకల్పించారని ఆయన వివరించారు. ఓటు హక్కు ఉంది కనుకనే ఈనాడు మన దళితవాడకు పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని ఆయన అన్నారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని, దేశంలో అణగారిన వర్గాలు ఇంకా ఆకలితో ఉండటానికి కారణమైన పాలకులకు మేం కనబడాలంటే మాకు ఓటు ఉండాలనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రజల పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ఒక్క ఓటు మిస్ కాకుండా నమోదు చేసే బాధ్యత తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

# (SIR)ప్రక్రియ లో భాగంగా ఓటర్ల సవరణ కార్యక్రమం



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,

(SIR )ప్రక్రియ లో భాగంగా ఓటర్ల సవరణ కార్యక్రమం పోలింగ్ స్టేషన్ చింతల్ కుంట ప్రాథమిక పాఠశాల బూత్ అశీ 198, 203 ,212 ,213 లెనిన్ నగర్ ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 ను సందర్శించిన బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య గారు వారితోపాటు ఖాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు లిసామిడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు దీూా లు ధరవత్ స్వామినాయక్ , టిట్ల కృష్ణ , కేతావత్ చిన్న మరియు నాయకులు వరి కుప్పలు శివ, గడి వేముల కృష్ణ ,వంశీ,లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ ఉద్యోగాల్లో పెద్ద గోస పైరవీలకే పోస్టులు



ఖమ్మం, మీడియా టుడే:-

రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా ప్రభుత్వం" అని గొప్పలు చెప్పుకుంటుంది. పేదలకు, అర్హులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చింది. కానీ ఖమ్మం జిల్లా తిరుమ లాయపాలెం మండలంలో జరిగిన ప్రీ ప్రైమరీ టీచర్ నియామకాలు చూస్తే ఆ మాటలు అన్నీ గాలి మాటలేనా అనే సందేహం వస్తుంది.మొత్తం మండలంలో కేవలం 3 పోస్టులు మాత్రమే వచ్చాయి. అర్హతలున్న వందలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ చివరకు ఈ 3 పోస్టులు కూడా "పైరవీ"కి బలయ్యాయి.అర్హురాలికి మోసం... అనర్హులకు కొలువులు బచ్చోడు గ్రామానికి చెందిన ఓ ఎస్సీ మహిళ డిఈడి , బీఈడీ పూర్తి చేసింది. ప్రీ ప్రైమరీలో పని చేసిన అనుభవం సర్టిఫికెట్ కూడా ఉంది. పైగా రిజర్వేషన్ కూడా ఉంది. అయినా ఆమెకు ఉద్యోగం రాలేదు.మరి ఎవరికి వచ్చింది? కేవలం డిగ్రీ మాత్రమే చేసిన, ఎటువంటి టీచింగ్ అనుభవం లేని బిసి యాదవ కులస్తులకు ఈ పోస్టులు కట్టబెట్టారు. అది కూడా ఒకే కుటుంబానికి ఏకంగా 2 పోస్టులు ఇచ్చారు.పైరవీలు చేసి, పలుకుబడి ఉంటే చాలు... అర్హతలు, రిజర్వేషన్లు అన్నీ గంగలో కలిపినట్టేనా?ఇందిరమ్మ ఇల్లు ం 2 ఉద్యోగాలు = ఒకే కుటుంబం ఇక్కడితో ఆగలేదు ఈ అన్యాయం. పైరవీతో 2 ఉద్యోగాలు కొట్టేసిన ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయించినట్టు స్థానికంగా చర్చ జరుగుతుంది. ఒకవైపు అన్నీ ఉన్నవాళ్లకు అన్నీ... మరోవైపు అర్హతలున్న ఎస్సీ మహిళకు మాత్రం "లేదు" అనే సమాధానం. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే?మంత్రి నియోజకవర్గంలో పైరవీల హవా,ఇది మరీ విడ్డూరం. ఈ తిరుమలాయపాలెం మండలం రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి నియోజకవర్గంలోనే ఉంది. "నా నియోజక వర్గంలో పైరవీలకు తావు లేదు" అని మంత్రి గారు అనేక సార్లు చెప్పారు. మరి ఆయన కళ్ల ముందే, ఆయన నియోజకవర్గంలోనే ఇంత పెద్ద ఎత్తున పైరవీలు జరుగుతుంటే ప్రోత్సహించింది ఎవరు?అధికారులు పట్టించుకోవడం లేదా? లేక పైనుంచి ఒత్తిడి ఉందా? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.ప్రశ్నిస్తున్న నిరుద్యోగులు చేసి, అనుభవం ఉండి, రిజర్వేషన్ ఉండి కూడా మాకు అన్యాయం జరిగింది. కేవలం డిగ్రీ చేసిన వారికి పైరవీతో ఉద్యోగాలు ఇచ్చారు. ఇది ఏ రకమైన న్యాయం?" అని బాధిత ఎస్సీ మహిళ కన్నీరు పెట్టుకుంది.ప్రీ ప్రైమరీ అంటూ పైరవీలకే కట్టబెట్టేదాన్ని ఈ ప్రభుత్వం అంటారా? అన్నీ ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ లకు కూడా ప్రభుత్వంలో అన్యాయమేనా?" అని నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే విచారణ జరపాలి,ప్రభుత్వం వెంటనే ఈ నియామకాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి. అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలి. "ప్రజా ప్రభుత్వం" అని చెప్పుకుంటున్నప్పుడు ప్రతి చోట పైరవీలకు స్థానం ఉండకూడదు. లేకుంటే ప్రజలు తిరుగుబాటు చేసే రోజు దూరంలో లేదు.

# మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు చొరవతో మల్లాయిపల్లి గ్రామానికి రూ.2.54 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్

## హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ నాగిరెడ్డి ప్రజలు పాలాభిషేకం చేసిన గ్రామ ప్రజలు



వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 12

పానగల్ మండలం, మల్లాయిపల్లి గ్రామానికి రూ.2.54 కోట్ల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన చిత్రపటానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని లిపాలాభిషేకం నిర్వహించారుబి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి మరియు నాయకులు మాట్లాడుతూ, మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు అని కొనియాడారు. గత కొన్నేళ్లుగా భీమా,ఖూ× కాలువ ద్వారా సాగునీరు గణనీయంగా అందడంతో సాగు విస్తీర్ణం పెరిగిందని, దానికి అనుగుణంగా విద్యుత్ అవసరాలు కూడా పెరిగి రైతులు తరచూ విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగానే, ఆయన వెంటనే విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క తో మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి రూ.2.54 కోట్ల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించడం గ్రామ అభివృద్ధిపై మంత్రి జూపల్లి గారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.అలాగే ఈ సబ్‌స్టేషన్ మంజూరుకు కృషి చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ , పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ నాయుడు మాజీ జెడ్పీటీసీ కేతపల్లి రవి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణ

## అందెల సమక్షంలో పార్టీలో చేరిన వివిధ కాలనీవాసులు

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ సర్కిల్ ప్రశాంతి హిల్స్ డివిజన్ లోని జనప్రియ నగర్ మరియు అయోధ్య నగర్ కాలనీవాసులు ఈరోజు బిజెపి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజు గారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారి సమక్షంలో పార్టీలో చేరారు ఈ సందర్భంగా శ్రీరాములు గారు కాలనీ వాసులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ దేశాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్ , సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్ , నాగభూషణం , రఘునాథ్ , బాలరాజు , సాయినాథ్ , కిరణ్ , రామకృష్ణ ముదిరాజ్ , అభిమన్యు , మల్లేష్ . పార్టీలో చేరినవారిలో : అనసూయ, బాలమణి, పవని, పూర్ణిమ, పి. సత్యవతి, కె. అనూరాధ, కె. ఉమాదేవి, వై. రమ్య, ఎం. స్వేత, సాయి కిరణ్, ఎం. అరుణ్ కుమార్, వై.వి. అనూప్ భూషణ్, కె. శ్రీకాంత్, మొహమ్మద్ హసన్, టి. పెంటయ్య, నాగేష్ కుమార్, ఆర్. సైదాచారి, పాండురంగ చారి ఎల్., గణేష్ బి., డి. సాయినాథ్, కె. శ్రీనివాస్, వి. రఘునాథ్, రాజు ఎం., పండు, రామకృష్ణ, అభిమన్యు, యాదమ్మ, పి. అనసూయ, నాగలక్ష్మి, శ్యామల, అన్నపూర్ణ, మహాలక్ష్మి, పి. అరవింద్, శంకర్, శివ, వి. క్రాంతి కిరణ్, ఎస్. అవినాష్, రాంబాబు, లలిత్ కుమార్, బిక్షపతి బాలరాజ్ తదితరులు ఉన్నారు.

# గ్లోబల్ ఎడ్యుకేషన్‌కు డ్రీమ్ వేవ్ గ్లోబల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

## సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

**గజ్వేల్ జులై 12(మీడియా టు డే )**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నూతనంగా ముట్రాజ్ పల్లి రోడ్ లో శ్రీకృష్ణ న్యూరో హాస్పిటల్ ఎదురుగా గ్లోబల్ ఎడ్యుకేషన్‌కు డ్రీమ్ వేవ్ గ్లోబల్ ను ఆదివారం సిద్దిపేట జిల్లా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లోబల్ యాజమాన్యం అనిల్ గౌడ్ శివారెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ గజ్వేల్ నియోజకవర్గం విద్యార్థులకు గ్లోబల్ ఎడ్యుకేషన్‌కు డ్రీమ్ వేవ్ గ్లోబల్ స్వదునయేగం చేసుకొవాలి విదేశాల్లో చదువు కొసం అమెరికా, బ్రిటన్ కెనడా ఆస్ట్రేలియా ఫ్రాన్స్ జర్మనీ డ్రీమ్ వేవ్ గ్లోబల్ విదేశీ విద్య కోసం అన్వేషించే విద్యార్థులకు,నిపుణులకు ఒక ప్రముఖ గమ్యస్థానం. విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు, వీసా ప్రాసెసింగ్, స్కాలర్‌షిప్ మార్గదర్శకాలను అందించే కన్సల్టెన్సీ లేదా సంస్థగా సేవలు అందిస్తుంది. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనే మీ కలలను సాకారం చేసుకోవడానికి డ్రీమ్ వేవ్ గ్లోబల్ సేవలతో మార్గదర్శకంగా ఉంటుంది. 9618509994,o44 7823749071 పైన నెంబర్లను సంప్రదించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, జాకీర్ భాయ్, నరేష్ గౌడ్, తఖియోద్దీన్ , సమీర్, పైజల్ , కొండల్ రెడ్డి,బాను గౌడ్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం విధుల్లో SIR అధికార యంత్రాంగం KLR

**ఉద్యోగులు ఎన్యూమరేషన్ ఫారమ్స్ పూర్తి చేసి ఇవ్వాలి.**

**దొంగఓట్లను తొలగిద్దాం- మన ఓట్లను కాపాడుకుందాం**

**కుటుంబంతో కలిసి ఎన్యూమరేష్ ఫామ్స్ నింపి ఇచ్చిన లక్ష్మారెడ్డి.**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తి చేసేందుకు దీూలు, అధికారులు ఆదివారం కూడా పని చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కొనియాడారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉపాధి, ఉద్యోగాలు చేసేవారు ఆదివారం సెలవు దినం రోజున వినియోగిం చుకోవాలని KLRకోరారు.ఈనెల 24తో SIR గడువు ముగుస్తున్నందున్న ఎన్యూమరేషన్ ఫారమ్స్‌ను పూర్తి చేసే దీూకు అందజేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ తరపున ఉన్న దీూా లు సైతం అక్రమ ఓట్లను తొలగించేలా అధికార యంత్రాం గానికి, దీూలకు సహకరించాలని కిచ్చెన్న సూచించారు.ఎన్యూమరేషన్ ఫారమ్స్ అందని వారు సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఓటర్ సమగ్ర సవరణ ఫారమ్స్ అందిస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. SIRలో పాల్గొనండి- ఓటును కాపాడుకోండి: KLR ఎన్యూమరేషన్ ఫారమ్స్ లో తప్పులు లేకుండా నింపి దీూలకు ఇవ్వాలని కోరారు. నిర్లక్ష్యం చేసినా ఓటు గల్లంతు అయ్యే ప్రమాదం ఉందన్నారు. లేదా ఆన్ లైన్ ద్వారా మీఓటును అప్ డేట్ చేసుకోవాలని సూచించారు. దొంగఓట్లను ఏరిపారే ప్రక్రియ SIR ద్వారా కొనసాగుతుందని... అందువల్ల నిజమైన ఓటర్లు తమ ఓటును కాపాడుకోవాలని KLR కోరారు. చివరి వరకు ఆగకుండా వీలైనంత త్వరగా SIRలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం అందజేసిన చిగీరింత నరసింహారెడ్డి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,**



జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని వెంకటాపూర్--కొత్తపేట్ గ్రామాల సరిహద్దుల్లో ఉన్న అతి పురాతన శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కోసం మాజీ వైస్ చైర్మన్ శ్రీ చిగీరింత నరసింహారెడ్డి గారు రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి ప్రతి భక్తుని బాధ్యత అని, దైవ సేవలో భాగంగా తాను ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ తమ వంతు సహకారం అందించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి సమాజంలో ఐక్యత, భక్తి భావనలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు సిల్వేరి సాంబశివ, ఉపాధ్యక్షులు జిట్టరాజు, బాలి నింగని జంగయ్య, టేకుల మాణిక్యం రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, నీరుడు శ్రీరాములు, ఆలయ కమిటీ జనరల్ సెక్రటరీ దండు శ్రీనివాస్ ముదిరాజ్, పగడాల ఉమేష్, తోట్ల శ్రీనివాస్, దండు విజయ్ కుమార్, నరసింహారావు, కిరణ్, ఆనంద్ రెడ్డి, ఆలయ అర్చకులు బాల మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

# “సర్” (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ : అనురాగ జయంతి

**మీడియా టుడే వలిగొండ జూలై :12**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్న ప్రక్రియని పరిశీలించారు. బిఎల్ఓ, బిఎల్ఏ లు ఎలా చేస్తున్నారు. ఒక్కో ఫారం ఫిల్ చేయడానికి ఎంత సమయం పడుతుంది. ఒక్కోక్క టీంకి ఎన్ని ఇండ్లు ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేసారు అని అడిగి తెలుసుకున్నారు.బయటి రాష్ట్రాల నుండి వచ్చిన ఇక్కడ ఉన్న వారి వివరాలు ఎలా సేకరిస్తున్నారని అడిగారు. ప్రతి ఫారంని జాగ్రత్తగా నింపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ జి. దశరథ బి ఎల్ ఏ అన్నేపర్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న-2వార్డు కౌన్సిలర్ నకిరేకంటి

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**



హాలియా మున్సిపాలిటీ పరిధిలో రెండో వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 02వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ - సైదులు గారు ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులతో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు పడిగపాటి సునీత-రమేష్, బొడ్డుపల్లి నాగమణి- లక్ష్మయ్య చారి గార్లకు ప్రొసీడింగ్ ఆర్డర్ అందజేయడం జరిగింది.స్థానిక కౌన్సిలర్ కు లబ్ధిదారులు చిరు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ గౌరవ సలహాదారుడు చిట్టిపోలు కర్ణ సాగర్,నకిరేకంటి సైదులు,వార్డు ఆఫీసర్ అనిత,మాజీ వార్డ్ నెంబర్లు వర్కల మల్లారెడ్డి, కుందూరు రాజిరెడ్డి, నాంపల్లి శేఖర్, మురళి, హరి, కిరణ్, సయ్యద్, తదితరులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కీ.శే. కామ్రేడ్ నోముల రామిరెడ్డి ఆశయాలను సాధిద్దాం

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు : మాటూరి బాలరాజు



**మీడియా టుడే వలిగొండ జూలై :12** కీ.శే. కామ్రేడ్ నోముల రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన ఆశయాలని సాధించినప్పుడే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. ఆదివారం రోజు వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామి రెడ్డి 20వ వర్ధంతి కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగిన సిపిఎం డివిజన్ నాయకులు కందాల రంగారెడ్డి సారథ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధ వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు. సిపిఎం పార్టీ విస్తరణ కోసం నిరంతరం కృషి చేశారని పేదల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నాయకత్వంలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. పరిసర గ్రామాలుగా ఉన్న వర్కట్ పల్లి, గోకారం గ్రామాల్లో సిపిఎం ఉద్యమ విస్తరణ కోసం అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని అన్నారు. వారి యొక్క స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నోముల జంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, సిపిఎం నాయకులు అంగిడి దేవేందర్ రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, వివిధ పార్టీల నాయకులు తాడూరి లింగస్వామి, కోలను రామిరెడ్డి, మంద నరసింహ యాదవ్, జక్కుల వెంకటేష్, ఉండ్రాటి వెంకటేష్, నోముల మహేందర్ రెడ్డి, రామిరెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో నిబద్ధతతో సేవలందించిన శ్రీనివాస్‌రెడ్డి

**ఉద్యోగ జీవితానికి వీడ్కోలు - పదవీ విరమణ అభినందన సభ పాల్గొని సన్మానించిన**

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 12** పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి. శ్రీనివాస్‌రెడ్డి ఆర్టీసీలో ఇన్‌చార్జి అకౌంట్స్ ఆఫీసర్‌గా సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి హాజరై శ్రీనివాస్‌రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగుల ప్రశంసలు పొందడం గొప్ప విషయమన్నారు. ఆర్టీసీలో సుదీర్ఘకాలం సేవలందించిన శ్రీనివాస్‌రెడ్డి సేవలు సంస్థకు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా కార్యక్రమాలకు కొత్త ఆరంభమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సమాజ సేవలోనూ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సోముల





వెంకటేశం సెట్, మదన్ మోహన్ రావు ,గంజి ప్రభాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట చర్చికాంపౌండ్‌లో పోలీసు కార్డన్ అండ్ సెర్చ్

**80 వాహనాలు సీజ్, ప్రతి ఇల్లు తనిఖీ**

**తనిఖీల్లో పాల్గొన్న డీస్పీ, సిఐ, 10 మంది ఎస్ఐ లు సహా మొత్తం 100 మంది పోలీసులు.**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, ప్రతినిధి: జూలై 12** , ప్రజల రక్షణ కోసం పోలీసులు ఉన్నారని, నేరాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ప్రజల రక్షణకోసమే నిరంతర తనిఖీలు నిర్వహిస్తు న్నామని సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు.సూర్యాపేట పట్టణలో పోలీసులు ఆదివారం తెల్లవారుజామున పట్టణంలోని చర్చికాంపౌండ్ కాలనీలో పోలీస్ కార్డన్ అండ్ సెర్చ్, తనిఖీలు ఆపరేషన్ నిర్వహించారు. సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ పర్యవేక్షణలో, పట్టణ సీఐ వెంకటయ్య, నేతృత్వంలో ఆదివారం తెల్లవారుజామున ఈ ఆపరేషన్ అత్యంత పటిష్టంగా ప్రణాళిక ప్రకారం నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కాలనీలోని అన్ని ఇళ్లను, వాహనాలను మరియు అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ ఆపరేషన్‌లో డిఎస్పీ, సిఐ, ఎస్ఐ లు, 100 పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని కారణంగా 80 వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా సూర్యాపేట డివిజన్ డిఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, సమాజంలో నేరాలు జరగకుండా అరికట్టడం, ప్రజల్లో నమ్మకాన్ని పెంచడం లో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించాం అన్నారు. కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు, గుర్తింపు లేని వారికి ఇండ్లు కిరాయికి ఇవ్వొద్దు అని కోరారు. వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు ఉండాలని సూచించారు. రోడ్డు ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలు కాలనీకి రాకుండా జాగ్రత్తగా ఉండాలని, మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు అని గంజాయి జీవితాలను నాశనం చేస్తుంది అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు పట్ల, అక్రమ రవాణా పట్ల, గంజాయి పట్ల పోలీసులకు సమాచారం దయల్ 100, 112 లకు తెలియజేయాలని కోరారు. కాలనీలో రక్షణగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. పోలీసు శాఖ అనుక్షణం రక్షణ కల్పిస్తూ రాత్రింబవళ్ళు గస్తీ నిర్వహిస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి: ఎల్. మల్లారెడ్డి

**జిల్లా మీడియా టుడే జూలై 12**





హవేలీ ఘనపూర్, : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలంటే జీఓ నం. 25ను సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక విద్యే విద్యా వ్యవస్థకు పునాదని, ప్రస్తుతం అనేక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతోనే ఐదు తరగతులకు బోధన కొనసాగడం వల్ల నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. తెలుగు, ఇంగ్లీషు, గణితం వంటి ప్రధాన సబ్జెక్టులకు ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించడంతో పాటు ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టును మంజూరు చేయాలని, బహుళ తరగతుల బోధనను దశలవారీగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీఆర్టీయూ నాయకులు సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, నందారం రఘుబాబు, రాజేందర్ రెడ్డి, త్యార్ల శ్రీనివాస్, బొగ్గుల సత్యం తదితరులు పాల్గొన్నారు.కేకేఆర్ సార్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా..

# సోడ్ లక్ష్మి చైత్రకు మెరుగైన వైద్యం అందించాలి

**హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ డాక్టర్లకు సూచించిన**

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**





**అశ్వరావుపేట, మీడియా టుడే** -హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం కొత్త గంగారం గ్రామానికి చెందిన సోడ్ లక్ష్మి చైత్రను వ్యక్తిగతంగా పరామర్శించి, ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా లక్ష్మి చైత్ర ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి డాక్టర్లతో మాట్లాడి, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి వచ్చే ఇలాంటి అనారోగ్య బాధితులందరికీ మంచి చికిత్స అందేలా చూడాలన్నారు. అలాగే సర్జరీలు అవసరం ఉన్న వారందరికీ ప్రభుత్వం ద్వారా ఎల్ ఓ సి జారీ చేసి, ఉచితంగా ఆపరేషన్లు జరిపించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మెదక్‌లో ఘనంగా మాజీ చైర్మన్ బాలగౌడ్ జన్మదిన వేడుకలు

**జిల్లా మీడియా టుడే జూలై 12**



మెదక్ పట్టణంలో ఆదివారం ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి, తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలగౌడ్‌తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి ఘనంగా అభినందించారు.ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాలగౌడ్ ప్రజాసేవతో పాటు పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజలకు నిరంతరం సేవలందించాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మణిక్ రెడ్డి, పాపన్నపేట మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, నాయకులు సోములు, మదన్ మోహన్ రావు, శ్రీనివాస్, రఘు, సాయి, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై ‘పోలీస్ అక్క’ అవగాహన కార్యక్రమం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 12**



మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ‘పోలీస్ అక్క’ కార్యక్రమంలో భాగంగా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ తస్లీమా స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యక్తిగత భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, అపరిచితుల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. వేధింపులు లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.విద్యార్థుల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, అవసరమైనప్పుడు నిర్భయంగా ‘పోలీస్ అక్క’ లేదా సమీప పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# అమరజీవి కామ్రేడ్ నోముల రామిరెడ్డి ఆశయాలను సాధిద్దాం

## -మాటూరి బాలరాజు - సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 12: అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన ఆశయాలని సాధించినప్పుడే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు.ఆదివారం వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామిరెడ్డి 20 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగిన సిపిఎం డివిజన్ నాయకులు కందాల రంగారెడ్డి సారథ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బంచరాయి,పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధ వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు,సిపిఎం పార్టీ విస్తరణ కోసం నిరంతరం కృషి చేశారని పేదల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నాయకత్వంలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు.పరిసర గ్రామాలుగా ఉన్న వర్కట్ పల్లి,గోకారం గ్రామాల్లో సిపిఎం ఉద్యమ విస్తరణ కోసం అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని అన్నారు వారి యొక్క స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నోముల జంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య,మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ,సిపిఎం నాయకులు అంగిడి దేవేందర్ రెడ్డి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి,వివిధ పార్టీల నాయకులు తాడూరి లింగస్వామి,కోలన్ రామిరెడ్డి,మంద నరసింహ,జక్కుల వెంకటేష్,ఉంగ్రాటి వెంకటేష్,నోముల మహేందర్ రెడ్డి,రామిరెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అంటే కాంగ్రెస్,కాంగ్రెస్ అంటే అవినీతి అని

# తీవ్రంగా ఖండించిన బిజెపి రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య

చిలుకూరు :-జూలై 12(మీడియా టుడే ) ప్రజా సమస్యలు బిజెపి పరిష్కారాలు కార్యక్రమంలో భాగంగా చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా బిజెపి చిలుకూరు మండల పార్టీ పర్యటనలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ సభా అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు రాష్ట్రంలో దరఖాస్తుల పాలన నడుస్తుందని ఏ ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు వెళ్లట్లేదని ఏ చిన్న పనికైనా పైరవీల పై ప్రజల ఆధార పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అవినీతి అని అవినీతికి మారుపేరు కాంగ్రెస్ అని అన్నారు ఈ సమావేశంలో జానకి నగర్ గ్రామంలో ఉన్న ప్రధానమైన డొంకదారి సమస్య కూడా తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే ఆ ప్రజా సమస్యపై ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ సమస్యను బట్టు చంద్రకళా ఠాకూర్ కృష్ణయ్య కి వివరించారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నూనె సులోచన, ఓరుగంటి కిట్టు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భూక్య సీత, మండల ఉపాధ్యక్షులు తిప్పిరిశెట్టి బసవయ్య ప్రధాన కార్యదర్శి కొండా శీను, దళిత మోర్చా నాయకులు మీసాల మట్టయ్య జానకి నగర్



గ్రామ నాయకులు మోతిలాల్, వంశి, శ్రీకాంత్, తులసి, గణేష్, కోటేష్, కార్తీక్, రమేష్, ఉమేష్, సుబ్బు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో పరిపాలన 'చెత్త సినిమా'లా ఉంది

**మాజీ మంత్రి పువ్వాడ - రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి!**

**అశ్వాపురం బీఆర్ఎస్ కార్యాలయంలో రేవంత్ ప్రభుత్వంపై ధ్వజం**

**కాళేశ్వరం నీళ్లిస్తే కేసీఆర్ గొప్పతనం ఒప్పుకోవాల్సి వస్తుందనే కుయుక్తులు ?**

**లక్షలాది క్యూసెక్కుల గోదావరి జలాలు సముద్రం పాలు.. రైతాంగానికి దక్కని ఫలాలు**




అశ్వాపురం, మీడియా టుడే;- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పరిపాలన ఒక చెత్త సినిమాను తలపిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అశ్వాపురంలోని నూతన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కారుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ లో రైతుల సమస్యలకు పరిష్కారం ఏంటని అడిగితే ప్రతిపక్ష నాయకుల రక్తం పారిస్తామనడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్తపిపాసి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. "రైతులకు నీళ్లివ్వడానికి మా రక్తమే అడ్డమైతే.. ఆ రక్తాన్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. పాపం పండిన నాడు హిట్లర్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది" అని హెచ్చరించారు. ఎందరో ముఖ్యమంత్రులను చూశామని, కానీ ఇంతటి నోటిదూల ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదన్నారు.రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా సోయి తెచ్చుకో..?మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసినా సీఎం రేవంత్ రెడ్డికి సోయి లేకపోవడం విచారకరమన్నారు. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీరు ప్రవహిస్తోందని, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చని గుర్తుచేశారు. మరో 100 రోజుల పాటు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుందని, రోజుకు 2 టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. "మేము మంత్రిగా ఉన్నప్పుడు ఇదే మేడిగడ్డ నుండి భద్రాచలం వరకు 25 లక్షల క్యూసెక్కుల నీళ్లు తెచ్చాం. అప్పుడు కొట్టుకుపోని భద్రాచలం.. ఇప్పుడు లక్ష క్యూసెక్కులు కూడా లేకపోయినా మునిగిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం నీళ్లు వస్తే ఎక్కడ కేసీఆర్ గొప్పతనం ఒప్పుకోవాల్సి వస్తుందో అని అనేక అబద్ధాలు చెప్పి దాన్ని పండబెడుతున్నారు" అని మండిపడ్డారు. మన పీకల మీద కడుతున్న పోలవరం పూర్తి అయితే భద్రాచలానికి ముప్పు వస్తుంది తప్ప.. మేడిగడ్డ వల్ల కాదని స్పష్టం చేశారు.హామీల అమలు ఏమైందిఎన్నికల సమయంలో దేవుడి సాక్షిగా, భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి మీద ఆన అని చెప్పిన హామీలను రేవంత్ రెడ్డి గాలికొదిలేశారని పువ్వాడ విమర్శించారు. యూరియా దొరకడం లేదని రైతులు రోడ్డెక్కితే వారు అసలు రైతులే కాదనడం హాస్యాస్పదమన్నారు. డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తామన్న రేవంత్ రెడ్డికి ఇప్పుడు ఆ ముచ్చటే గుర్తులేదన్నారు. గతంలో రైతుబంధు పెట్టుబడి సాయాన్ని కేవలం ఒకట్రెండు ఎకరాలకు మాత్రమే ఇచ్చి తర్వాత జాడే లేకుండా చేశారని దుయ్యబట్టారు. అత్తా కోడళ్లకు ఇస్తామన్న మహిళల డబ్బులు ఏమయ్యాయని, పినపాక నియోజకవర్గంలో ఎవరికైనా ఆ డబ్బులు అందుతున్నాయా అని ప్రశ్నించారు. నిరుద్యోగుల పట్ల జాబ్ క్యాలెండర్ మోసపూరితంగా మారిందని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ అందక విద్యార్థుల జీవితాలు దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్‌కు డిస్కమ్‌ల లింక్ పెట్టి దానిని ఎత్తివేయడానికి కుయుక్తులు పన్నుతున్నారని, తెలంగాణ రాకముందు కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు, బీఆర్ఎస్ హయాంలో అద్భుత విద్యుత్ సరఫరాను ప్రజలు గమనించారని గుర్తుచేశారు. అభివృద్ధి పడకేసింది.. ?బీఆర్ఎస్ హయాంలో పినపాక నియోజకవర్గంలో బీటీపీఎస్ ఫ్యాక్టరీ, మున్సిపల్ అభివృద్ధి, కలెక్టరేట్ల అభివృద్ధిని వేగవంతం చేశామని పువ్వాడ తెలిపారు. కానీ తాము దిగిపోయేటప్పుడు సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయో.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 30 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అక్కడే ఉన్నాయని, పాలమూరు ప్రాజెక్టు పరిస్థితి కూడా దారుణంగా తయారైందని ఎద్దేవా చేశారు. ఇక్కడి నీళ్లను ఇతర ప్రాంతాలకు తీసుకుపోవడానికి చూపిస్తున్న ఉత్సాహం.. స్థానిక చెరువులు నింపడానికి మంత్రులు ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు.రాజీలేని పోరాటాలు చేస్తాం..?సింగరేణిలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపై పార్టీ పరంగా పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పువ్వాడ అజయ్ కుమార్ వెల్లడించారు. కాంగ్రెస్ చేసే విమర్శలకు బీఆర్ఎస్ పార్టీ భయపడి ముడుచుకు కూర్చోదని, మరింత ఘాటుగా స్పందిస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.?విలేకరుల సమావేశం అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఖమ్మం మాజీ లోక్‌సభ ఎంపీ నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వాపురం సెంటర్‌లోని తుళ్లూరి ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. అక్కడ యార్లగడ్డ బలరాం మాతృమూర్తి దివంగత యార్లగడ్డ సువర్ణలత దశదిన (పెద్దకర్మ) కార్యక్రమానికి హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ ప్రతిమా సింగ్



మెద జిల్లా మీడియా టుడే జూలై 12 మెదక్ జిల్లాలో జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (నేషనల్ డీ-వార్మింగ్ డే) కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 1,81,425 మంది పిల్లలను గుర్తించగా, వారికి పంపిణీ చేసేందుకు 2,36,400 అల్బెండజోల్ మాత్రలను సిద్ధం చేసి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బందికి శిక్షణ పూర్తి చేసి, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అల్బెండజోల్ మాత్రలు కడుపులోని నులిపురుగులను నిర్మూలించి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని, ఈ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని కలెక్టర్ స్పష్టం చేశారు. జూలై 13న మాత్రలు తీసుకోలేని పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.చేతుల పరిశుభ్రత పాటించడం, శుభ్రమైన నీరు తాగడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం, మరుగుదొడ్లను వినియోగించడం, పాదరక్షలు ధరించడం వంటి పరిశుభ్రత అలవాట్లు నులిపురుగుల నివారణకు ఎంతో అవసరమని సూచించారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బాలల సంరక్షణ గృహాలు తదితర సంస్థలన్నీ ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.

# ఏడిఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ, జులై 12 (మీడియా టుడే): మిర్యాలగూడ పట్టణంలోని టాకా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడిఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూం ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి షోరూంను పరిశీలించి, అందుబాటులో ఉన్న వివిధ రకాల ఎలక్ట్రిక్ బైక్ మోడళ్ల వివరాలను తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వ్యయాన్ని తగ్గించడంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ మొబిలిటీకి మరింత ఆదరణ పెరుగుతుందని, యువత ఆధునిక సాంకేతికతతో కూడిన పర్యావరణహిత వాహనాలను ప్రోత్సహించాలని సూచించారు. మిర్యాలగూడలో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం స్థానిక ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. షోరూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, షోరూం యాజమాన్యం, వ్యాపారవేత్తలు, అభిమానులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి చిట్యాల నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 12: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నుండి చిట్యాల వరకు నాలుగు లైన్ల రోడ్డు వెడల్పుకు ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న భువనగిరి చిట్యాల నాలుగు లేన్ల రహదారి కల ప్రజా ప్రభుత్వంతో నేడు సాకారమైంది.రూ. 339.59 కోట్ల వ్యయంతో హెచ్ ఏ ఎం హైబ్రిడ్ అన్యుటీ మోడల్ విధానంలో భువనగిరి నుండి చిట్యాల వరకు రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర రోడ్లుడభవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.దశాబ్దాలుగా ఈ రహదారి విస్తరణ కోసం ప్రజలు ఎదురుచూస్తుండగా, ప్రజా ప్రభుత్వం ఆ కోరికను నెరవేరుస్తుంది.ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, రహదారి భద్రత మెరుగుపడి,రవాణా సౌకర్యాలు విస్తరించి, ప్రాంతీయ వాణిజ్యం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు లభించనుంది.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వుల్లో ప్లాస్టిక్ నిషేధం.




మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 12): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు నిషేధం విధించారు. సంరక్షణలో భాగంగా శ్రీశైలం వెళ్లే యాత్రికుల వాహనాలను మన్ననూర్ చెక్ పోస్ట్ వద్ద తలికి చేస్తున్నారు. ప్లాస్టిక్ బాటిల్లు, ప్లేట్లు, గ్లాసులు, వంటి వస్తువులను అనుమతించకుండా పరిశీలించిన అనంతరం వాహనాలను అడవిలోకి అనుమతిస్తున్నారు.

# గోల్డ్ మెడలిస్ట్ చైతన్యను అభినందించిన ఎమ్మెల్యే.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 12): ఉత్తరాఖండ్ లో కరాటే ఇండియా అసోసియేషన్ నిర్వహించిన 4వ కే ఐ ఓ జాతీయ కరాటే ఛాంపియన్షిప్ లో బంగారు పతకం సాధించిన చైతన్యను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శాలత కప్పి సన్మానించి అభినందించారు. నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని అక్కారం గ్రామానికి చెందిన చైతన్య జాతీయస్థాయిలో రాణించి అచ్చంపేటకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆకాంక్షించారు.

# ఎస్.ఐ.ఆర్. వేగవంతం చేయండి

## ఆర్డీవో బన్సీలాల్

## ఎన్నికల సర్ ఓటర్ లిస్ట్ పరిశీలించిన ఆర్డీవో బన్సీ లాల్

## మండల తాసిల్దార్ శ్రీనివాసులు




చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 11 కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి మండల కేంద్రంలో ఆదివారం ఆర్డీవో బన్సీలాల్ పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దమారూర్,దగడపల్లి, అమ్మాయిపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో బన్సీలాల్ మాట్లాడుతూ, ఓటరు జాబితాపారదర్శకంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో సమర్పించి, జాబితా సరిదిద్దుకునేందుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట చిన్నంబావి తహసీల్దార్ శ్రీనివాస్,గిర్దవర్ కురుమూర్తి, శ్రీశైలం,అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

**వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ ఎన్నికలు నిర్వహించాలి**

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్**

**హామీల సాధన కోసం జరిగే గాంధీభవన్ ముట్టడికి చిలుకూరు నుంచి భారీగా తరలిరావాలని పిలుపు**



**చిలుకూరు:-జూలై 12 (మీడియా టుడే ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేసి, వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.ఆదివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం చిలుకూరు గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, ముఖ్యంగా ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా వికలాంగుల సామాజిక భద్రతా పెన్షన్‌ను రూ.6,000లకు పెంచాలని,బస్సుల్లో వికలాంగులకు 100 శాతం రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి వెంటనే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని,మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం 2016లో వికలాంగుల రక్షణకై తీసుకు వచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం--2016ను సమర్ధవంతంగా అమలు చేసి, చట్టం నిబంధనల మేరకు అన్ని రంగాల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించడంతోపాటు రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో ఒక మహిళ వికలాంగురాలికి, ఒక పురుష వికలాంగుడికి గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లోను వికలాంగులకు అవకాశం కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగునే మంత్రిగా నియమించాలని, రాష్ట్రంలో నూతన పింఛన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, త్వరలో లక్షలాదిమంది వికలాంగులతో చేపట్టే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ ముట్టడికి చిలుకూరు గ్రామం నుంచి వికలాంగులు ఎక్కువ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం మండల విద్యార్థి భాగం నాయకులు యరగాని బజార్, సంఘం చిలుకూరు గ్రామ శాఖ నాయకులు కస్తూరి వీరబాబు, గజ్జి సైదులు, కిట్టమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

**వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, ప్రతినిధి: జూలై 12** వార్డు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యం శిబిరం అభినందనీయం అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం 16వ వార్డులో కౌన్సిలర్ షేక్ జహీర్ ఆధ్వర్యంలో ఏ ఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజ సేవా దృక్పథంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్ జహీర్, ఏ ఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషా ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు,శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, వెన్న మధుకర్ రెడ్డి, నాగు నాయక్, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, మల్లెపాక అనిల్, మూల ఎల్లయ్య, 16వ వార్డు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు టియూడబ్ల్యూజే టిజేఎఫ్ (ఎచ్ -143) ఘన సన్మానం





**మీడియా టుడే ఖమ్మం,ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి పార్ల మెంటరీ పార్టీ నేతగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టియూ డబ్లూజే టిజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని ఆయన నివాసంలోఘనంగా సన్మానించారుఈ సందర్భంగా యూనియన్ నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి వుంటా-**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ప్రజల గొంతుకగా పనిచేస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను మీడియా సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి యూడబ్ల్యూజే టిజేఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి నేషనల్ కౌన్సిల్ మెంబర్ సాంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు, ప్రశాంత్ రెడ్డి, హరీష్, వనం నాగయ్య, మందుల ఉపందర్,టెంమ్జూ జిల్లా కార్యదర్శి రజనీకాంత్, టౌన్ అధ్యక్షులు జగదీష్ యూనియన్ టౌన్ కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు,ఎస్ వి రెడ్డి, బి.యాదగిరి, రేపాక యాదగిరి, పులి శ్రీను, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడీ సభ్యులు ఇస్సశీపల్లి వెంకటేశ్వర్లు,నాగ శేఖర్, మురళి, అర్ కే, నాగేశ్వరావు, నల్ల మోతు శ్రీనివాస్, సాయి, సుధాకర్, సాయి పాల్గొన్నారు.

# “విద్య”కు చేయూతే ట్రస్ట్ లక్ష్యం

**-ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ప్రతిభగల నిరుపేద విద్యార్థుల విద్యాభాస్యానికి చేయూతనివ్వడమే పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ -చైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. విద్యార్థులతో పాటు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ట్రస్ట్ కృషి చేస్తున్నదని పుల్లయ్య తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన ఆకుల నూహిత సాయి బియస్సి నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతుంది. -నూహిత సాయి తల్లి అనురాధ ఇండ్లలో పనిచేసుకుంటూ కుమార్తెను చదివిస్తుంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందించాలని ట్రస్ట్ ను సంప్రదించినట్లు పుల్లయ్య తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో ఆకుల నూహిత సాయి విద్యాభాస్యం కోసం రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో కుంచకూరి సతీష్, ఝాన్సీ దంపతుల సౌజన్యంతో అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థుల విద్యాభ్యాసం పేదరికంతో ఆగిపోకుండా ఉండేందుకు ట్రస్ట్ సహకారం అందిస్తుందని -తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలని తెలిపారు. సహాయం పొందిన వారు భవిష్యత్తులో తమ -వంతుగా ఇతరులకు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక - వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ



కార్యక్రమంలో కుంచకూరి సతీష్, ఝాన్సీ కుమారి, పోష్య సాయి, విశ్రాంత ఉపాధ్యాయులు అబ్దుల్ షరీఫ్, విద్యార్థిని తల్లి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు



**ఖమ్మం జులై 12 మీడియా టుడే** ఖమ్మం నగరం.ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు తెలంగాణ రాష్ట్ర గనులు, పరిశ్రమల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలు, రోస్టర్ పాయింట్ సిస్టమ్‌లో అవసరమైన సవరణలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రిగారికి మౌఖికంగా వివరించారు. ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, రోస్టర్ పాయింట్ విధానంలో ఉన్న సమస్యలను సరిదిద్ది అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకులు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని వాటిని పరిశీలించి సంబంధిత స్థాయిలో చర్చించి తగిన చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభద్రం, పల్లా రాజశేఖర్, ఉద్యోగ సంఘ నాయకులు జంగం లక్ష్మణ్ రావు, గుడిపూడి కృష్ణయ్య, పెరుమాళ్లపల్లి శ్రీనివాస్, కె. రామారావు, మాల మహానాడు నాయకులు ముదుసు జాకబ్ ప్రతాప్, దాసరి శ్రీనివాస్, కొరివి దయానంద్, ఊళ్లోజి రమేష్ , పాగ యోనా, కామా ప్రభాకర్, కరాటే వేణు, కొప్పుల రామారావు, బిందె రమేష్, న్యాయవాదులు రెంటాల ఆనంద్, మర్రి ప్రకాష్, గోసోజు క్రిస్టపర్, తోగరు భాస్కర్, ఉల్లోజి జగన్, చింతపల్లి వెంకన్న, జమ్మి వీరబాబు, రవి, గొట్టిముక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో చురుగ్గా కొనసాగుతున్న సర్ కార్యక్రమం ప్రక్రియ

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 12):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో వివిధ వార్డుల్లో సర్ ప్రక్రియ కొనసాగుతుంది. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం 12వ వార్డు మరియు 20వ వార్డు ఓటు మ్యాపింగ్ జరుగుతుంది.ఈ కార్యక్రమంలో 12వ వార్డు మాజీ కౌన్సిలర్ షమీం 20వార్డ్ ఇంచార్జ్ లక్ష్మణ్ బాబు ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ బి ఎల్ ఓ భారతి తదితరులు పాల్గొన్నారు ఈనెల 24 చివరి తేదీ కావడంతో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ ఫామ్స్ తీసుకున్న వాళ్లందరికీ ఇంటింటా తిరిగి ఇంటిమేషన్ ఇస్తూ మీరు వెంటనే ఓటు నమోదు చేసుకోండని లేకపోతే మీకు ఓటు ఓటు హక్కు కోల్పోవడం జరుగుతుందని మీరు ఓటు నమోదు చేసుకోవాలని ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మరబోయిన రవి యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 12:**



శేరిలింగంపల్లి డివిజన్ ప్రాంతాల ప్రజలకు పార్టీ కార్యాలయం ద్వారా అందుబాటులో ఉండి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి కృషి చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ఈ కార్యాలయం ప్రధాన ఉద్దేశమని మరబోయిన రవి యాదవ్ తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా వేదికగా ఈ కార్యాలయం పనిచేస్తుందని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ జట్టుకు బలరాం యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 12:**



ఉప్పల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక పిసి ఎల్ -6 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జట్టుకు, కాంగ్రెస్ సీనియర్ లీడర్ బలరామ్ యాదవ్ ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు బలరామ్ యాదవ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఉత్సాహాన్ని నింపుతాయని, స్థానిక అసోసియేషన్ జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ 10,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించిన బీజేపీ నేత మేడపాటి ప్రకాష్ రెడ్డి.

**మీడియా టుడే నిజామాబాద్ జిల్లా (జులై 12):**




నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 56వ పోలింగ్ బూత్‌లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎంపీఆర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఓటరు నమోదు, సవరణకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి, స్థానిక బీఎల్ఓ సుజాతకు అందజేశారు. అనంతరం బూత్ స్థాయిలో జరుగుతున్న ఓటరు వివరాల సేకరణ, ధృవీకరణ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన అక్కడి అధికారులకు, సిబ్బందికి సూచించారు.

# కేజీ వీల్స్ రోడ్లపై ప్రయాణిస్తే చర్యలు తప్పవు.. సీఐ మధు

**మీడియా టుడే మధిర:**




ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కేజీ వీల్స్ తో రోడ్లపై తిప్పొద్దని రైతు సోదరులకు మధిర సీఐ మధు ఆదివారం ఓ ప్రకటనలోవిజ్ఞప్తి చేశారు. దమ్ము పనులకు ఉపయోగించే డాక్టర్లకు అమర్చి కేజీ వీల్స్ తో గ్రామీణ రహదారులు లేదా ప్రధాన రహదారులపై ప్రయాణించడం వలన రహదారులు ధ్వంసం అయ్యే అవకాశం మెండుగా ఉందని దాని దృష్టిలో పెట్టుకొని రైతు సోదరులు మసులుకోవాలని సూచించారు. కేజీ వీల్స్ వలన ప్రభుత్వ ప్రజా ఆస్తికి నష్టం వాటిల్లటమే కాకుండా ఇతర వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఒక ప్రాంతం నుంచి వేరే పొలం లోకి మారే సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని అట్లు కాకుండా నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సోదరులందరూ పోలీస్ శాఖకు సహకరించి ప్రజా ఆస్తులను,రహదారులను కాపాడాలని ఆయన కోరారు

## ప్రముఖ వ్యాపారవేత్త గీతా వెంకన్న సతీమణి కి నివాళులర్పించిన నగర ప్రముఖులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ప్రముఖ వ్యాపారవేత్త నగర మున్నూరు కాపు నాయకులు.మలిశెట్టి వెంకన్న (గీతా వెంకన్న) సతీమణి జయలక్ష్మి దశదిన కర్మ స్థానిక గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్ నందు జరిగింది.ఈ కార్యక్రమంకు విచ్చేసి జయలక్ష్మి కు నివాళులు అర్పించిన మున్నూరు కాపు ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ మేకల బిక్షమయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మెంతుల శ్రీశైలం,నగర నాయకులు సముద్రాల శ్రీనివాసరావు, నాళం సతీష్, సి హెచ్ విప్లవ కుమార్, జి శ్రీదేవిమరియు పసుపులేటి నాగరాజు తదితరులు..అనంతరం గీత వెంకన్న మరియు వారి కుమారులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## చిలుకూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**చిలుకూరు :-జూలై 12(మీడియా టుడే )** సూర్యాపేట జిల్లా చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-2001 బ్యాచ్కు చెందిన పదో తరగతి విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆదివారం ఒకేచోట చేరారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం తాము చదువుకున్న నాటి గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలో లక్ష్మీనారాయణ, నరేష్, నవీన్, ఉమా, ఎల్లయ్య, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పనులు ప్రారంభం

### -సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్



**మర్కుక్,జూలై 12 మీడియా టుడే** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం లెంకల కిష్టవ్వ సత్యనారాయణ ఇందిరామ్మా ఇల్లు పనుల ప్రారంభనికి ముగ్గు పోయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ వార్డు సభ్యులు దండు కరుణాకర్, మ్యాకల శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి ఇంటి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దుర్గేష్ లెంకల కిష్టయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణంపల్లి ఎల్లమ్మను దర్శించుకున మర్కుక్ నాయకులు




**మర్కూక్ జులై 12(మీడియా టు దే )** చేగుంట మండల పరిధిలోని గల కర్ణంపల్లి ఎల్లమ్మ తల్లిని మర్కుక్ మాజీ ప్రజాప్రతినిధులు ఆదివారం దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ , కొండపోశమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, నాయకులు పాపోల్ల రాజు,అన్నారం నాగిరెడ్డి, మీడియా ప్రతినిధులు జాలని యాదగిరి, కానుగంటి మహిపాల్ రెడ్డి, కటకం ఆరవింద్ చారి, మాచిరెడ్డి నరసింహ రెడ్డి, తదితరులున్నారు.

## రోడ్డు పైన నాటు వేసి నిరసన తెలిపిన గ్రామస్తులు

### -సి సి రోడ్డు వేయమని ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు

### -ఇప్పటికైనా ఒకటవ వార్డులో సి సి రోడ్డు వేయాలని విజ్ఞప్తి



**మర్కుక్ జూలై 12 మీడియా టుడే** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గల మొదటి వార్డులో వర్షాకాలం వస్తే చాలు రోడ్డు పైన నడవడానికి కూడా వీలు లేకుండా మొత్తం వర్షం నీటితో నిండిపోయి ఉంటుంది. వర్షాకాలం మొత్తం ఇదే పరిస్థితి అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన కూడా విని నినానట్టుగా నడుచుకుంటున్నారని వార్డు లోని గ్రామస్తులు తెలిపారు. ఆదివారం నాడు వార్డులోని ప్రజలు రోడ్డు పైన నాటు వేసి వారి బాధను, సమస్యను తీర్చాలని మండలంలోని అధికారులకు,నాయకులకు విజ్ఞప్తి చేశారు.గత 10 సంవత్సరాల నుండి ప్రతి వానకాలం మాకు నడవడానికి కూడ రావడం లేదని,ఈ వార్డును పట్టించుకునె వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో గల అన్ని వార్డులలో మరమ్మతులు,సి సి రోడ్ల పనులు జరుగుతున్నాయి కానీ మొదటి వార్డులో మాత్రం ఎందుకు రోడ్డు పనులు జరగడం లేదని నాయకులను, అధికారులను వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మొదటి వార్డులో సి సి రోడ్డు నిర్మించి మా సమస్యను పరిస్కరించాలని వారు కోరారు.

## పాములపర్తి శ్రీ మహంకాళి ఆలయం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం

### -ప్రత్యేక అలంకరణలో శ్రీ మహంకాళి అమ్మవారి దివ్య దర్శనం



**మర్కూక్ జులై 12(మీడియా టు దే )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మహంకాళి ఆలయం వద్ద ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకరణలో దివ్య దర్శనం ఇచ్చారు.అనంతరం విశ్వకర్మ సంఘం సభ్యులు మాట్లాడుతూ నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని,అమ్మవారికి చేసే సేవలో ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,తాండ స్వామి గౌడ్,విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చక్రేశ్వర శివాలయ నూతన చైర్మన్‌గా లక్ష్మణ్ పటేల్ ప్రమాణ స్వీకారం



**మీడియా టుడే నిజామాబాద్ జిల్లా (జులై 12):** :బోధన్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ చక్రేశ్వర శివాలయ నూతన చైర్మన్‌గా లక్ష్మణ్ పటేల్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. వారితో పాటు ఆలయ నూతన ధర్మకర్తలుగా ఆరుగొండ శంకర్, సున్నం గంగాధర్, జక్కం వీరప్ప, ఈరపురం మౌనిక, పోశెట్టిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులను వారు ఘనంగా సన్మానించారు. వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు నూతన చైర్మన్ లక్ష్మణ్ పటేల్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో ప్రత్యేకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన చైర్మన్ లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ చారిత్రాత్మక చక్రేశ్వర ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని స్పష్టం చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్క భక్తుడు, పట్టణ ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

# వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

### ఓజీ ఫిట్‌నెస్ స్టూడియో ఫిట్ కోదాడ గా తీర్చిదిద్దాలి

### ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణకు వ్యాయామం ఎంతో అవసరం - ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, జూలై 12 (మీడియా టుడే)-:** పట్టణంలో యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర సాధనే విజయానికి పునాది అని కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడలోని ఈషా ఇన్‌స్పైర్ భవనంలో ప్రారంభమైన ఓజీ ఫిట్‌నెస్ స్టూడియోను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణకు వ్యాయామం ఎంతో అవసరమని, యువతతో పాటు మహిళలు, ఉద్యోగులు కూడా ప్రతిరోజూ కొంత సమయం శరీరక దృఢత్వానికి కేటాయించాలని సూచించారు. ఆరోగ్యకరమైన శరీరం, దృఢమైన మనసు ఉంటేనే సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు.స్టూడియో నిర్వాహకులు కోదాడ ను ఫిట్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. వ్యాయామం కేవలం శరీరాకృతికే కాకుండా ఆత్మవిశ్వాసం, మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణను పెంపొందిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకుని ఫిట్‌నెస్‌ను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జిమ్ సెంటర్ లు యువత భవిష్యత్తు ను తీర్చి దిద్దేవిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు వైస్ చైర్మన్ మల్లీశ్వరి, టిపీసీసీ డెలిగేట్ లక్ష్మీ నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లు,



మున్సిపల్ కమిషనర్ రమాదేవి కాంగ్రెస్ నాయకులు సామినేని రమేష్ స్టూడియో నిర్వాహకులు, ఆలేటి రాంబాబు,డాక్టర్ సురేష్, నవీన్, ఖాజా హుస్సేన్,, ఫిట్‌నెస్ ట్రైనర్లు,, ప్రజాప్రతినిధులు,, యువకులు పాల్గొన్నారు.

## ప్రముఖ గాయని ఎస్. జానకి మరణం పట్ల కళాశాల సంతాపం

### జానకమ్మ మరణం కళా రంగానికి తీరనిలోటు- గడిపె మల్లేశ్ టివి,రెడియో జానపద గాయకులు.



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 12** దక్షిణ భారత సినీ సంగీత ప్రపంచంలో జానకి తన గాన మాధుర్యంతో సంగీతాభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ తెలిపారు. అనేక చిత్రాల్లో పాత్ర సన్నివేశాలకు, సందర్భాలకు అనుగుణంగా నవరసాలను పలికిస్తూ జానకి పాడిన పాటలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశాయని జానకమ్మ తెలుగు వారు కావడం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణమని గడిపె మల్లేశ్ అన్నారు. జానకి వేలాది తెలుగు, తమిళం, హిందీతో పాటుగా మొత్తం 17 భాషల్లో 50 వేలకు పైగా పాటలు పాడి అనేక జాతీయ పురస్కారాలు అందుకున్నారని గడిపె మల్లేశ్ గుర్తుచేశారు. జానకమ్మ మరణం భారత చలన చిత్ర పరిశ్రమకే కాకుండా కోట్లాది సంగీతాభిమానులకు తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి చేకురాలని జానకి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత గాయకులు తెల్లం మురళి మధు,బొయిని సంపత్,కునుసోత్ భద్రు నాయక్,డాక్టర్ తైదల అంజయ్య, దేవర కనకయ్య, వరుకొలు కళా చందర్,పిట్టల తిరుపతి,నన్నే అజయ్ కుమార్ గజ్జేల కనకయ్య,చిట్టి దేవేందర్ రెడ్డి,ఎర్రమరాజు దేవరాజు,తూర్పాటి మహేందర్, పత్తేం రమేష్ తదితరులు సంతాపం ప్రకటించారు.

# పేదల ఆరోగ్యానికి పెద్దపీట

### నిమ్స్ వైద్య చికిత్సకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఎల్వోసీ అందజేత

**నిజామాబాదు జులై 12 (మీడియా టుడే ప్రతినిధి):** నియోజకవర్గంలోని పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని, అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో ఆదివారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని ఆటో నగర్ కు చెందిన మూడున్నరేళ్ల బాలిక ఉమ్మే కుర్సుం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. ఎయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలుహైదరాబాదులోని బీపీ నగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటు వచ్చాయన్నారు. పేదలు దీర్ఘకాలిక వైద్య సమస్యలు ఉన్నవారు, అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వేయి కోట్లతో నిర్మించి, పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. 132 మంది ప్రొఫెసర్లు, 133 మంది సీనియర్ డాక్టర్లు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియం



చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐ ఆర్ హెల్ప్ డెస్క్ ప్రారంభం



**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 12...** నిజామాబాద్ నగరంలోని 14వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ కార్పొరేషన్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ప్రారంభించారు.తన సొంత బూతులో ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి రామకృష్ణ చేతుల మీదుగా బిఎల్ఓ పద్మ కి అందజేశారు.ఓటు హక్కును కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు, 14వ డివిజన్లో వివిధ బూత్ ల వారీగా పర్యటించారు.సతీష్ నగర్ డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఎస్ ఐ ఆర్ అవగాహన శిబిరంలో పాల్గొని ప్రసంగించారు.భగత్ సింగ్ కాలనీలో మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, అదేవిధంగా టైలరింగ్ కోచింగ్ తీసుకుని ప్రభుత్వ సహకారంతో కుట్టు మిషన్లు పొందిన మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ... ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి ఓటు హక్కును పటిష్టపరిచే బాధ్యతలో భాగంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఈ విధమైన కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ అబ్దుల్ వాహిద్,నగర ఉపాధ్యక్షులు బసవ సాయి,రాజు,14వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు షకీల్, ముజాహిద్,మౌనిక, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

### తురక కాశ సంక్షేమ సంఘం బలోపేతానికి

# జగదేవపూర్‌లో నూతన కమిటీ ఏర్పాటు

**జగదేవ్ పూర్ : జూలై 12 ,(మీడియా టుడే)** జగదేవపూర్: తురక కాశ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో ఆదివారం జగదేవపూర్ మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా మహమ్మద్ నవాబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ షబ్బీర్, సహాయ కార్యదర్శిగా ఎం.డి. హుస్సేన్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే చాట్లపల్లి గ్రామ కమిటీని ఏర్పాటు చేసి, గ్రామ అధ్యక్షుడిగా ఎం.డి. మహబూబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ షాదుల్లాను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు మహమ్మద్ నవాబ్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కరీం, మహమ్మద్ అఫ్సర్, షరీఫ్, మహబూబ్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు లభించినవి

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 12



శ్రీ సత్య సాయి సేవ సమితి వనపర్తి వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సుల గురించి రాజస్థాన్ నుండి శివలింగం ను తీసుకురావడం జరిగినది ఈ రోజు ఉదయం 11 గంటలకు శ్రీ సాయి ఈశ్వర లింగం నకు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు లభించినవి పుట్టపర్తి నుండి వనపర్తికి శ్రీ సాయి ఈశ్వర లింగం ను వనపర్తి మందిరానికి వచ్చిన సందర్భంగా సాయి భక్తులు సేవాదళ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూర్వకుంభము ,మంగళ హారతులతో స్వాగతం పలికినారు ఇలాంటి చక్కటి అవకాశం వనపర్తి మందిరానికి కలగడం చాలా అదృష్టం అని భక్తుల వ్యక్తం చేస్తున్నారు శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ సి రమేష్ రెడ్డి మాట్లాడుతూ గురువారం నాడు ప్రత్యేక అభిషేకాలు పూజలు ఉంటాయని తెలియపరిచినారు సేవాదళ్ సభ్యులు శ్రీరామ్ రెడ్డి, సాయిరాంశెట్టి, రామ్ రెడ్డి, స్వామి పవన్ మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

# మాందాపూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



జగదేవపూర్ :జులై 12 (మీడియా టుడే)

జగదేవపూర్ మండలం మాందాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు లింగాల శ్యామల--శ్రీనివాస్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల మౌనిక ముత్యం పాల్గొని లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ర రాములు, వార్డు సభ్యులు నర్ర నవీన్, సురేష్, కుల పెద్దమనిషి నర్ర విజయ్, గ్రామ పెద్దలు లింగాల పెద్దిరాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మొటకొండూర్ మండల సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి, ఎంపీ, ప్రభుత్వ విప్ లకి వినతిపత్రం అందచేసిన బిఆర్ఎస్ నాయకులు

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:



తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలకు వంగపల్లి నుండి కాప్రాయపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో నూతన రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, అండర్ డ్రైనేజీ వ్యవస్థ మరియు కూడళ్ల అభివృద్ధికి నిధులకు మంజూరు చేయలని వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో భూమండ్ల యాదయ్య, ఎగ్గిడి కృష్ణ ,యండి బురాన్,జివిలికపల్లి వెంకటేష్, గంధమల్ల మధు,బొట్ల మహేష్, కొంపెల్లి నర్సింహులు,బొట్ల పాండు బొట్ల ప్రశాంత్,రేగు నాగులు,దడిగె మధు,పల్లపు మధు,బందెల శివ,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెటూరి ప్రజలకు గుడ్ న్యూస్ పాముకాటుకు ఇకపై108లోనూ మందు!

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:




పల్లెటూర్లో ప్రజలు ముఖ్యంగా రైతులకు ఎదురయ్యే ప్రమాదాల్లో ప్రముఖమైనది పాముకాటు.మన ప్రాంతాల్లో ఉండే అత్యంత విషసర్పాల్లో రెండు, మూడు రకాలే ఎక్కువగా మనకు ఎదురవుతుంటాయి. నాగుపాము,రక్తపింజరి, కట్లపాము ఈ మూడు పాముకాట్లే మనిషి ప్రాణాలను తీస్తుంటాయి. పాము కాటు వేసిన గంటలోపే ఆస్పత్రులకు వెళ్తే ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో మారుమూల గ్రామాల ప్రజలు సరైన సమయంలో ఆస్పత్రులకు వెళ్లలేక ప్రాణాలు కోల్పోతుంటారు. వారి కోసం ప్రభుత్వం ఇకపై 108లోనూ పాముకాటుకు మందును ఉంచింది.ప్రభుత్వం చేసిన ఈ కొత్త ఆలోచనతో ఎంతోమంది రైతులు, ప్రజలు సకాలంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఎవరికి ఏ సమయంలో ప్రమాదం జరిగినా కొద్ది క్షణాల్లోనే 108 అక్కడ ఉంటుంది. ఈ 108లో ఎక్కువగా యాక్సిడెంట్ కేసులే వస్తుంటాయి. దానికి సంబంధించిన మందులే ఉంటాయి. అత్యవసర చికిత్స చేసేందుకు అనుకూలమైన విధంగా 108 వాహనాలను సిద్ధం చేశారు. ఇకపై అందులో పాముకాటు మందు కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# వళ్ళపు ఉప్పలయ్య పెద్ద కుమారుడు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని వచ్చి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు వళ్ళపు ఉప్పలయ్య పెద్ద కుమారుడు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామం ఇప్పల్లలో పెద్ది మల్లేశం దశదినకర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగామోహన్‌కు సన్మానం

## -ఘనంగా సన్మానించిన బుస్సాపూర్ శంకర్



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 12 : నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ సుంకరి గంగామోహన్, కోశాధికారి తొగర్ల రాజేందర్ కి బిజెపి నేత, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, బీసి సాధికారత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సాపూర్ శంకర్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుస్సాపూర్ శంకర్ మాట్లాడుతూ జర్నలిజం రంగంలో సుంకరి గంగామోహన్ ఎన్నో సంవత్సరాలుగా నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఆయన ఎన్నిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, మీడియా ప్రజలకు మరియు సమాజానికి వారధిగా నిలిచి ప్రజాస్వామ్య బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సుంకరి గంగామోహన్ కి శు భాకాంక్షలు తెలియజేసి, ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిక సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్ తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, లిక్కి కుమార్, రామ కృష్ణ, వినోద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ, విద్యా ప్రగతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూలై 12:-

పర్యావరణ పరిరక్షణ, విద్యా ప్రగతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎదిర 5వ డివిజన్ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఊర చెరువు కట్ట పైన ఏర్పాటు చేసిన ఐ లవ్ ఎదిరే లోగోను ఆవిష్కరించారు. అనంతరం చెరువు కట్ట పైన మొక్కలు నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామస్తులు కలసికట్టుగా చెట్లు నాటడం వాటిని విద్యార్థుల పేర్లు మీదే ఏర్పాటు చేసి, వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకు అప్పచెప్పడం చాలా అభినందనీయమని, ప్రతి విద్యార్థికి ఒక చెట్టును బాధ్యతగా అప్పగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. ఆలాగే చెరువు కట్ట పైన ప్రజలు సేద తీరేందుకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు సొంత డబ్బులతో బెంచీలు ఏర్పాటు చేయడం చాలా శు భపరిణామం అని ఆయన చెప్పారు. జిల్లా చుట్టూ ఉన్న అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారుతున్న నేటి పరిస్థితుల్లో అత్యధిక చెట్లు నాటడం అత్యవసరమని తెలిపారు. నీటి సమస్యలను అధిగమించడానికి చెట్ల పెంపకం ఎంతో కీలకమని, భూగర్భ జలాల సంరక్షణకు ఇది దోహదపడుతుందని ఆయన అన్నారు. ఐటీ పార్క్ వంటి కంపెనీల కోసం గ్రామ రైతులు భూములను సమకూర్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, దానికి ప్రతిఫలంగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమరరాజా వంటి పరిశ్రమల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంస్థలతో మాట్లాడి ఉద్యోగాలు ఇప్పటికే కొందరికి ఇప్పించామని ఆయన చెప్పారు. ఇంకా కొంతమంది యువతకు రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థల్లో స్థానిక విద్యార్థులకు అధికంగా ప్రవేశాలు లభిస్తున్నాయని, మన మహబూబ్ నగర్ ఐఐఐటీ కళాశాలలో 200 సీట్లకు గాను 140 మంది విద్యార్థులు మన ఉమ్మడి జిల్లా విద్యార్థులే ప్రవేశాలు పొందారని అన్నారు. విద్యా రంగంలో పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థులకు మెరుగైన సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాలు పెంపు, కొత్త ఉపాధ్యాయుల నియామకం, పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలు వంటి చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లు, పాఠశాల భవనాలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పాఠశాలల్లో మంచి ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, వారికి ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు. రాజకీయ నాయకులు అనేవారు దౌర్జన్యాలు చేయడం, భూకబ్జాలు చేయడం, అమాయకులను



బెదిరించడం కాదని, గ్రామ అభివృద్ధి, విద్యా పురోగతి, యువత భవిష్యత్తు కోసం కృషి చేయడం కావాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఎదిర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఈ ప్రాంతం అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పదవతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, కార్పొరేటర్లు బి.లలిత భాను చందర్, పెద్ద గొల్ల నర్సింహులు, నాయకులు మైత్రి యాదయ్య, చంద్రకాంత్ రెడ్డి, హన్మంతు, నాగన్న, జాజిమొగ్గ నర్సింహులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమ చంద్రుడు. పిడి పురుషోత్తం. పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక, వ్యవసాయ కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపు

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి జిరాంజీ చట్టాన్ని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,విద్యుత్ సవరణ బిల్లును,విత్తన చట్టాన్ని,జాతీయ ఆహార భద్రత చట్ట సవరణలను విరమించుకోవాలనే డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 10 న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న " జైల్ భరోకార్యక్రమంలో "ార్మికులు,వ్యవసాయకార్మికులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్, భువనగిరిలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో " జిల్లా సదస్సు " సిఐటియు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేస్తూ,రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ సంపద సృష్టికర్తలైన కార్మికుల పైన, రైతుల పైన,వ్యవసాయకూలీలపై భారాలు మోపుతుందని విమర్శించారు.గ్రామీణ పేదలకు బువ్వ పెట్టే ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి విబి జిరామ్ జీ చట్టం తెచ్చి కూలీల పొట్టగొడుతుందని అన్నారు. ఈ చట్టం వల్ల గ్రామీణ పేదల ఉపాధి అవకాశాలు తగ్గి,మళ్లీ వలస బాటలు పట్టే పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. డిమాండ్ ఆధారంగా పని లేకుండా కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మరోపక్క పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని దీనివల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు మరియు యూనియన్ పెట్టుకునే హక్కు కోల్పోతారని అన్నారు. ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని పని గంటలు పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్ సబ్సిడీలకు ముప్పు ఏర్పడే విధంగా, వ్యవసాయం దెబ్బ తినే విధంగా విద్యుత్ సవరణ బిల్లు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చారని దీనివల్ల పేదలకు, రైతులకు ఇస్తున్న సబ్సిడీలు ఎత్తివేయబడతాయని ప్రవేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విత్తన సవరణ చట్టం తెచ్చి రైతాంగంపై పెద్ద ఎత్తున భారాలు మోపుతున్నారని అన్నారు. ఈ విత్తన సవరణ వల్ల నకిలీ లేదా నాసిరకం విత్తనాల వల్ల పంట నష్టపోతే కంపెనీల బాధ్యత లేకుండా పోయి రైతాంగం నష్టపోతారని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్ కంపెనీల గుత్తాధిపత్యం కోసం మోడీ ప్రభుత్వం ఇలాంటి నాటకాలు ఆడుతుందని అన్నారు. పేదలకు బువ్వ పెడుతూ ఎంతో ఉపయోగపడుతున్న జాతీయ ఆహార భద్రత చట్టాన్ని కూడా మార్చడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇప్పటివరకు అంత్యోదయ అన్న యోజన కింద పేద కుటుంబాలకు నెలకు 35 కిలోల బియ్యం ఇచ్చే దానిని మార్చి కేవలం ఆ కార్డు ఉన్న ఒక్కొక్క వ్యక్తికి 7 కిలోలు ఇస్తానని చెప్పడం చాలా దారుణమని అన్నారు. చట్టం



వల్ల పేదోడి నోటికాడి పువ్వును మోడీ ప్రభుత్వం గుంజుకుంటుందని విమర్శించారు ఈ విధంగా అనేక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ " జైల్ భరో " కార్యక్రమంలో ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వెంకట్రాములు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మూడు సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్స్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి పాండు, సిరుపంగి స్వామి, జూకంటి పౌల్, సల్లూరి కుమార్, మాయ కృష్ణ , కోట రామచంద్రారెడ్డి , కందాడి సత్తిరెడ్డి , పైళ్ల యాదిరెడ్డి, గౌరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేష్ , మంచాల మదు, బొడ్డు కిషన్, ర్యాకల శ్రీశైలం,బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభిమాన నాయకునికి హృదయపూర్వక అభినందనలు

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఆదివారం రోజు మండల కేంద్రంలో ఓర్పుకు నిలువెత్తు నిదర్శనం నిజాయితీకి చిరునామా సేవాభావానికి ప్రతిరూపం వివాదరహిత వ్యక్తిత్వంతో, ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రియ నాయకుడు యాస లక్ష్మారెడ్డి ప్యాక్స్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పాశం అనంతరెడ్డి,మండల కాంగ్రెసు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్ధులు,నాయకులు బత్తిని ఉప్పలయ్య,చెరుకు శ్రీనివాస్ గౌడ్ ల సమక్షంలో యువజన కాంగ్రెస్ నాయకులు మొలుగూరి రాజు,మల్లం మణిదీప్,జిల్లాల పూర్ణచందర్ రెడ్డి,యాస సుభాష్ రెడ్డి,గడ్డం హరీష్, చెపురి సాయి,పైళ్ళ మహేశ్ లు మరియు శ్రేయోభిలాషులు మోలుగూరి కర్ణాకర్,ఆరె వెంకన్న,యాస కిరణ్ లు కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని మరింత నిలబెట్టుకుంటూ,రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందించి,సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని,మీ సేవా ప్రస్థానం మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని,ప్రజల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా బొమ్మకంటి జంపయ్య గౌడ్

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన బొమ్మకంటి జంపయ్య గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా నియామక పత్రాన్ని అందజేసిన జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్.ఈ సందర్భంగా జంపెయ్య గౌడ్ ను పలువురు నాయకులు,సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తానని జంపయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం గౌడ్ జై గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎల్.రాజ్ గౌడ్,బత్తిని రాజు గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ఎరుకల యతీశ్వర్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ యాదాద్రి భువనగిరి జిల్లా,సుధాగాని రామచంద్ర. రామచంద్రయ్య గౌడ్,జై గౌడ్ మండల అధ్యక్షుడు సురవి రవి గౌడ్,నారపల్లి కార్పొరేటర్ పంబాల యాదయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యం లో పిఏసీఎస్ డైరెక్టర్‌కు సన్మానం

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పిఏసీఎస్ డైరెక్టర్ గా నియామకం కాబడిన తాజా మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా సతీమణి పద్మని మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఆర్యవైశ్యులు రాజకీయంగా మరియు అన్ని రంగాల్లో రాణించాలని మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పోలిశెట్టి నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.టి.సి. మర్యాల వెంకటేశ్వర్లు,మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గుండా శ్రీధర్,కోశాధికారి గంధే సత్యనా రాయణ, శ్రీలత, యువజన విభాగం అధ్యక్షులు దాచ శ్రీహరి,కార్యదర్శి రావుల వెంకన్న,దారం ఆంజనేయులు, బజ్జూరీ కృష్ణ,బెల్దే రవీందర్ బి.సత్యనారాయణ, దాచ శ్రీహరి, కోడిత్యాల రమేష్,మురారిశెట్టి రాజు,సురేష్, వెంకటేశ్వర్లు, నరేందర్,సోమ రాజు,రావుల కృష్ణ,శ్రీనివాస్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## సంగీత చరిత్రలో జానకి చిరస్థాయిగా నిలిచింది


**సబ్బుబిళ్ల జానకి మీద అపురూప చిత్రం వేసిన**

**ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజు**



గజ్వేల్ జులై 12(మీడియా టు డే )
తన మధుర గానంతో కోట్లాది మంది హృదయాలను తాకిన ప్రముఖ గాయని ఎస్. జానకి మరణం తీరని లోటు అని జానకి అపురూప చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద చిత్రించి అభిమానాన్ని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రముఖ కళాకారుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జానకి గానం ఎప్పటికి మన హృదయాల్లో నిలిచి పోతుందన్నారు. భారత సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ సహా అనేక భాషల్లో వేలాది పాటలు ఆలపించి భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందాన్నారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,
మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ ఎస్ పి ఆర్ కన్వేషన్ హాల్ లో జరిగిన సింగిరెడ్డి ఉపేందర్ రెడ్డి గారి కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు

## క్రాంతి నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నికలు

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని క్రాంతి నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినీత్ సామలని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా, కొమ్ము శ్రవణ్ కుమార్ ని ఉపాధ్యక్షులుగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు నూతన కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, శ్రీ గణపతి బప్పా ఆశీస్సులతో ఈ ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను గత సంవత్సరాల కంటే మరింత వైభవంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అలాగే క్రాంతి నగర్ ప్రజలు, యువత, దాతలు మరియు భక్తులందరూ ఈ మహోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం


**ప్రారంభించిన మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రోజు నూతనంగా ఏర్పాటు చేసిన ఆలేరు పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి విజ్ఞప్తి చేసిన నాయకులు



మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యని తన నివాసంలో ఆదివారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి తమ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని దత్తాయపల్లి,వేల్పుపల్లి,గుజ్జ వాణికుంట తండా ప్రజా ప్రతినిధులు నాయకులందరు చేసిన విజ్ఞప్తికి తప్పకుండా ఆయా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆయాగ్రామాల నాయకుల విజ్ఞప్తికి స్పందించి హామీ ఇచ్చిన సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలందరి పక్షాన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన ఆయాగ్రామాల నాయకులు.

# వర్షాల లేమితో రైతాంగం సంక్షోభంలో తక్షణ చర్యలు చేపట్టాలి

**గందమల్ల ప్రాజెక్టును వెంటనే పూర్తిచేయాలి!**



మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:
వర్షాభావం, పెరుగుతున్న సాగు ఖర్చులు, ఎరువులు--విత్తనాల కొరత, రైతులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం తదితర సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేస్తే ఇవాళ దాని ద్వారా రైతులకు నీళ్లిచే వారని, ఇప్పటికైనా ఆ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఆదివారం తుర్కపల్లిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురవక ఇప్పటికే విత్తనాలు వేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఒకవైపు వర్షాభావం, మరోవైపు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరగడంతో సాగు వ్యయం భారీగా పెరిగిందని చెప్పారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ పరిస్థితులు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ రుణాలను సులభంగా మంజూరు చేయాలని, పంటలకు అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాభావంతో దెబ్బతిన్న రైతులను వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. రైతు పండించిన ప్రతి పంటకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని బేజాడి కుమార్ అన్నారు. రైతుల కోసం ప్రాజెక్టు అని, రైతుల భూములు లాక్కోవడంలో చూపిన శ్రద్ధ, ఆ ప్రాజెక్టును పూర్తి చేయడంలో లేదని, వెంటనే గందమల్ల నిర్మాణం పూర్తి చేసి, రైతులకు నీళ్లిస్తే కరువు సమయంలో ఆదుకునే వారని అన్నారు. పంట బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందేలా చూడాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి వెళ్తోందని ఆయన అన్నారు. రైతు, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, లేకపోతే ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి అంజయ్య,సుంచు రాములు, ఆర్. ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండలంలో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన. - రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ. మహబూబ్‌నగర్

మీడియా ప్రతినిధి. (జులై 12)



ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జడ్చర్ల ఎన్నికల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ఈఆర్ఓ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆదివారం మిడ్జిల్ మండలం వేముల గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 258ను, వెలుగోముల గ్రామం పోలింగ్ కేంద్రం నెం. 239ను, బైరాన్ పల్లి పోలింగ్ కేంద్రం నెంబర్ 231 లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు నమోదైన డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షించారు. ఈ పోలింగ్ కేంద్రాల పరిధిలో అత్యల్ప డిజిటైజేషన్ నమోదును గమనించిన అదనపు కలెక్టర్ ఏన్యూమరైజేషన్ ఫారాల డిజిటైజేషన్ను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బి.ఎల్.ఓ లు ఎన్యుమరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏఈఆర్ఓ/తహసీల్దార్, బీఎల్ఓ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, బీఎల్ఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మౌన దీక్ష కాదు మైక్ దీక్ష చేసిండు

**జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు లేని దీక్ష రామ భక్తుల దీక్ష ఎలా అవుతుంది**

**మైనార్టీ ఓట్లు పోతాయని భయంతోనే రాముని దీక్ష అని చెప్తూ ఒక్కసారి కూడా జైశ్రీరామ్ నినాదం ఇవ్వలేదు**

**కాంగ్రెస్ అంటే ముస్లిం పార్టీ అనే నినాదాన్ని మరోసారి నిరూపించుకున్న . వి హెచ్**

**కాంగ్రెస్ పార్టీకి ధైర్యం ఉంటే జైశ్రీరామ్ అన్న నినాదాలతోటి ప్రజల్లోకి రండి**

**బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 12 :
రామోజీపేట శ్రీ స్వరామచంద్రస్వామి ఆలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ చేసిన మౌన దీక్షను ఖండించిన భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ మౌన దీక్ష అని పేరు పెట్టుకుని మైకు దీక్ష చేశారని అన్నారు. రాముని కొరకు దీక్ష చేస్తున్నామని చెప్తూ ఒక్కసారి కూడా జై శ్రీరామ్ నినాదాలు ఇవ్వలేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. రామ భక్తున్ని రాంబంటుని అని చెప్తున్నా వి.హనుమంతరావు మీ దీక్షలో జైశ్రీరామ్ నినాదాన్ని ఎందుకు చేయలేదో చెప్పగలరా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం పార్టీ అన్న మీ రేవంత్ రెడ్డి మాటల కు కట్టుబడి, మైనార్టీ సంతుష్టీకరణ కొరకు ఈ విధంగా చేశార అని అన్నారు. దీక్ష మొత్తంలో భాజపాను విమర్శించడం తప్పితే వారు శ్రీరాముని కి గాని హిందువులకు గాని చేసింది ఏదో చెప్పలేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకుల నరనరాలలో రాముడు ఉన్నాడని, రామ భక్తి ఉన్నదని, 500 సంవత్సరాలు చట్టబద్ధంగా అయోధ్య రాముని మందిర నిర్మాణం కోసం పోరాటం చేసిన ప్రతి హిందూ చివరి భరోసా భారతీయ జనతా పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. 100 కోట్ల హిందువుల ఆకాంక్ష కు చట్టబద్ధ ముగింపు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రావడం వల్లే సహకారమైందని హిందువులందరూ బలంగా విశ్వసిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ కచ్చితంగా జైశ్రీరామ్ నినాదం తీసుకుని గల్లి గల్లీలో తిరుగుతుందని అన్నారు. నేడు రాముని పట్ల ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ధైర్యం ఉంటే జైశ్రీరామ్ అన్న నినాదాలతోటి ప్రజల్లోకి రండి అప్పుడు ప్రజలు మిమ్మల్ని విశ్వసిస్తారా భారతీయ జనతా పార్టీని విశ్వసిస్తార అన్న విషయం బయటపడుతుందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు మేము ఒక ఉచిత సలహా ఇవ్వదల్చాము, మీరు కచ్చితంగా రామ భక్తులే అయితే మీ సమావేశాల్లో ఒక్కసారి జై శ్రీరామ్ నినాదం ఇచ్చి చూడండి ఎంతమంది మీ వెంట ఉంటారో ఎంతమంది రామ భక్తులు మీ కాంగ్రెస్ లో ఉన్నారో అప్పుడు అర్థమవుతుంది అని అన్నారు. రామ భక్తుడైన మీరు మీ యొక్క ఆయుధమైన వ్యంగ్యాస్త్రాలు రాముని విషయంలో, తిరుపతి తిరుపతి లడ్డు విషయంలో ఉపయోగించడం, జైశ్రీరామ్ నినాదాన్ని వ్యంగంగా మాట్లాడటం బాధాకరం అని అన్నారు. హనుమంతరావు హిందువుల పట్ల భాజపాపట్ల హిందుత్వం పట్ల మాట్లాడిన వ్యంగ్యమైన మాటల ను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ మండల కార్యవర్గ సభ్యులు పలుమారీ రవి , చిమ్మనగొట్టి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు చిక్కుడు శ్రీనివాస్ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇల్లందు, మీడియా టుడే;-



ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన గురుకుల విద్యాలయంలో పిఆర్టి టీచర్ ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఆ ఆయన కుటుంబంలో విచాద చాయ లు నింపింది... భార్య 3 నెలల గుడ్డును అనాధలను చేసింది.. ఈ సంఘటన ఇల్లందు మండలం సుభాష్ నగర్ ఏరియాలోని గౌతమీబుద్ధ ఐటిఐ కళాశాల సమీపంలో ఈనెల 10వ తారీఖు తెల్లవారుజామున జరిగింది.. గుండాల మండలం రోలగడ్డ గ్రామానికి చెందిన ఈసం రవి ఉద్యోగరీత్యా ఇల్లందు సుభాష్ నగర్ ఏరియాలో నివాసం ఉంటున్నాడు. ఈసం రవి కారేపల్లి మండలం గాంధీనగరం వద్ద ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో కాంట్రాక్ట్ టీచర్ గా పని చేస్తున్నాడు. చేసుకొని ఇంటికి వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి తన వేకిల్ అదుపుతప్పి కింద పడిపోయి మృతి చెందాడు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కుటుంబం ప్రభుత్వాన్ని వేడుకుంది.

## బాధిత కుటుంబానికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందజేసిన పట్నం అవినాష్ రెడ్డి

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,



.హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డిషాబాద్ మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆరుగురి హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివారం మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాన్ని సబితా రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 1 కోటి డిపాజిట్ చేయాలని, వికలాంగురాలు అయిన బాధిత బాలిక సోదరి మేఘనను ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి బాధిత కుటుంబానికి తన వంతుగా రూ. 5లక్షలు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్, నరసింహారెడ్డి, వెంకట్ యాదవ్ తదితరులున్నారు.

## వేములవాడ రాజన్న కొండగట్టు అంజన్న సన్నిధిలో ఇరవత్రి రాజశేఖర్

మీడియా టుడే ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా జూలై 12 :
ఆర్మూర్ పట్టణంలోని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఈరవత్రి రాజశేఖర్ ఆదివారం వేములవాడ రాజన్న, జగిత్యాల జిల్లా కొండ గట్టు అంజన్న లను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆర్మూర్ నియోజక ప్రజలపై తమరి ఆశీర్వాదాలు చల్లని చూపు చూడాలని, వర్షాలు కురవక రైతులు, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రజలు ఆనందంగా ఉండాలని ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా నిర్వహించారు, పూజ కార్యక్రమంలో రాజశేఖర్, వారి సతీమణి సునిత, కూతురు చిట్టెమ్మ,కుమారుడు సిద్దార్థ రాయుడు,తమ్ముడు సలాఖ జీవన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

## రేపు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి పర్యటన

**-రూ.1,775.51 కోట్ల అంచనా వ్యయంతో**

**రహదారి పనులకు శంకుస్థాపన.**

మహబూబ్‌నగర్ ప్రతినిధి/ హైదరాబాద్, జూలై 12:
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 1,775.51 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల విస్తరణ, మరమ్మత్తు పనులకు రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం శంకుస్థాపన చేయనున్నారు పర్యటన సాగనుందిలా:-హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) ఫేజ్-1 కింద చేపట్టనున్న నాలుగు ప్యాకేజీల పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నారాయణపేట జిల్లా మక్తల్‌లో రూ. 573 కోట్లతో మహబూబ్‌నగర్-1 ప్యాకేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గద్వాల--రాయచూర్ రహదారిపై రూ. 339.39 కోట్లతో మహబూబ్‌నగర్-2 ప్యాకేజీ పనులకు భూమి పూజ చేయనున్నారు. మధ్యాహ్నం వనపర్తిలోని జడ్చర్ల రోడ్డులో రూ. 359.09 కోట్లతో వనపర్తి-2 ప్యాకేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎల్లూరు గ్రామం వద్ద కొల్లాపూర్--మొలచింతలపల్లి మార్గంలో రూ. 504.03 కోట్లతో వనపర్తి-1 ప్యాకేజీ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# రూ.30 కోట్లతో కోదాడ--అనంతగిరి బీటీ రోడ్డుకు శంకుస్థాపన

**అనంతగిరి మీడియా టుడే జూలై 12**
**ప్రతినిధి ఎస్ వెంకటేశ్వర్లు**



కోదాడ నుంచి అనంతగిరి వరకు రూ.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ రహదారి పూర్తయితే కోదాడ--అనంతగిరి మధ్య ప్రయాణం మరింత సులభతరం కావడంతో పాటు స్థానిక రైతులు, మేకపోతుల సత్యనారాయణ వాని ముస్తఫా లక్ష్మీపురం విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మూడు కిలోమీటర్ల 3కె రన్ ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 12 న్యూస్,**




ఈరోజు +ఎవీజ 59 జిల్లేలగూడ డివిజన్ లోని R&N రెడ్డి నగర్ TKR బస్టాండు దగ్గర నుండి మూడు కిలోమీటర్ల 3కె రన్ ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని టీం యువ అధ్యక్షులు వెంకటేష్ ఉపాధ్యక్షులు అచ్చుతానంద ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్ అవేర్నెస్ వింగ్ ఈగల్ ఫోర్స్ హైదరాబాద్, మాజీ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, ధనలక్ష్మి రాజ్, స్థానిక హనుమాన్ నగర్ వరంగల్ ఎరియా ఏసిపి రమేష్ కుమార్, పవన్ కుమార్ రెడ్డి ఎస్సై ఆంటీ క్రూసైడ్ సొసైటీ, ప్రశాంత్ కుమార్ రిస్లింగ్ కోచ్, శ్రీకాంత్ రెడ్డి, సూర్యనారాయణ లు విచ్చేసి మన ప్రాంతం నుండి గంజాయి, డ్రగ్స్ ని పారదోలి గంజారహిత ప్రాంతంగా తయారు చేసుకోవాలని అందుకు యువత ముందుకు వచ్చి ఈ యొక్క డ్రగ్స్ గంజాయి నిర్మూలన కొరకు పాటుపడాలని కోరడం జరిగింది, పోలీసు వ్యవస్థ ప్రజలు కలిసి పోరాడితే తప్ప ఈ డ్రగ్స్ మహమ్మారి నీ పారదోనలేమని కోరారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి టీం యువ వారికి సహకరించిన మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ గారిని అభినందించారు

# కేశ్పల్లి గంగారెడ్డి జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 12.**

జక్రాన్ పల్లి మండలం కేశ్పల్లి గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలు కేశ్పల్లి గంగారెడ్డి జన్మదినం సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి,కేశ్పల్లి రవి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రవి మాట్లాడుతూ...గంగా రెడ్డి ప్రతి మండలం,గ్రామ గ్రామాన ఎంతో అభివృద్ధి చేశారని,ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నారు,మంచి పేరు సంపాదించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ప్రజలు పాల్గొన్నారు.

# ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

**నడిగూడెం, జూలై 12(మీడియా టుడే)-:**



నిత్యం ధ్యానం చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఖమ్మం జిల్లాకు చెందిన పిఎస్ ఎస్ఎం అధ్యక్షురాలు కాటేపల్లి శైలజ తెలిపారు.. ఆదివారం మండల పరిధిలోని బృందావన పురం గ్రామానికి చెందిన కొండ ఉపేందర్ ఇంటిపై నూతనంగా నిర్మించిన పిరమిడ్ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జీవనశైలిని మార్చుకోవాలని అన్నారు. అలాగే మాంసాహారం తీసుకోవద్దని శాఖాహారం తీసుకోవాలన్నారు. విషతుల్యంతో కూడిన ఆహార తీసుకోవడం వల్ల అనేక జబ్బులు వస్తున్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ధ్యానం చేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. ధ్యాన గురువు పత్రీజీని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ధ్యానం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొండ ఉపేందర్ నాగమణి దంపతులు, బజ్జూరి అప్పిరెడ్డి, బజ్జురు వీరారెడ్డి తీగురి నారాయణరెడ్డి సాద కోటేశ్వరరావు మండవ వెంకటేశ్వరరావు మోత్కూరు శ్రీనివాస్ మిర్యాల ఆంజనేయులు పుట్ట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించిన శ్రీనివాసరెడ్డికి కాలనీవాసుల కృతజ్ఞతలు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నాగారం జూలై 12**



నాగారం డివిజన్ పరిధి న్యూ హనుమాన్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న శివాలయానికి సహాయ సహకారాలు అందిస్తున్న నాగారం డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంతో స్లాబ్ వేయించి, ఆలయ అభివృద్ధికి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మారడుగు గ్రామంలో సర్ కార్యక్రమాన్ని వివరిస్తూ ఫారాల పంపిణీ.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 12):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మారడుగు గ్రామంలో ఇంటింటి కి తిరుగుతూ సర్ కార్యక్రమాన్ని వివరిస్తూ సర్ ఫారంలు అందిస్తు సర్ పత్రాలను నింపుతూ ఓటు నమోదు చేసుకోవాలని వివరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారి మాణిక్య. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్గ్రామ సర్పంచ్ దేశవత్ హన్మ నాయక్. గ్రామ ఉప సర్పంచ్ అలీమ్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్. మైనార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గఫ్ఫార్ మద్దిమడుగు ఆలయ కమిటి డైరెక్టర్ సుబ్బదాస్ . చెంచు సేవ సంఘం నాయకులు మండ్లి అంజయ్య. వార్డు మెంబర్ బయ్యన్న . మల్లేష్.రాంలాల్. మల్లయ్య.పాల్గొన్నారు

# వంగపల్లి వేదికగా రూ.358 కోట్ల విలువైన హ్యామ్ (హెచ్ ఏ ఎం)పథకం బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

## భారీ ర్యాలీ,ఘన స్వాగతం, విజయవంతమైన బహిరంగ సభ



**మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ నేలికంటి సత్యం, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంగపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద సుమారు రూ.358 కోట్ల నిధులతో హ్యామ్ (హెచ ఏ ఎం)పథకం కింద చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడి ప్రజలకు,రైతులకు,విద్యార్థులకు, వ్యాపార వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు రాయగిరి నుండి వంగపల్లి గ్రామం వరకు దాదాపు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో వాహనాలు, కార్యకర్తలు పాల్గొనడంతో మొత్తం మార్గం కాంగ్రెస్ పార్టీ జెండాలతో, నినాదాలతో మారుమోగింది. ప్రజలు రహదారుల వెంట నిలబడి నాయకులకు ఘన స్వాగతం పలికారు.ర్యాలీ అనంతరం వంగపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి మరియు ఇతర ప్రజాప్రతినిధులకు స్థానిక నాయకులు,కార్యకర్తలు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు.డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు,పూల వర్షం మధ్య నాయకులను సభా వేదిక వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రహదారుల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మరిన్ని అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, పార్టీ శ్రేణులు, అధికారులు, మహిళలు, యువకులు, రైతులు, వేలాది మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల్లో మార్పు చూస్తుంటే మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందనిపిస్తుంది

## స్కామ్ ల ప్రభుత్వం పోయి స్కీం ల ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

### రేవంత్ రెడ్డి కి ఈద్ కా జవాబ్ పత్తర్ సే దేనా అన్నట్టు సమాధానం ఇచ్చాను - మాజీ మంత్రి హరీష్ రావు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూలై 12 :** రాష్ట్ర ప్రజల్లో మార్పు చూస్తుంటే మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, స్కామ్ ల ప్రభుత్వం పోయి స్కిం ల ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలో జీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో సర్ పై అవగాహన కార్యక్రమాన్ని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరీష్ రావు హాజరైన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, రాష్ట్రాల్లో సర్ ప్రక్రియతో ఓట్లు గోల్ మాల్ అయ్యి ఫలితాలు మారాయి అంటున్నారన్నారు. కాబట్టి సర్ పై అలెర్ట్ గా ఉండాలన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆశవాహులు సర్ ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. బిఎల్ఏలను పట్టించుకోవాలన్నారు. లేకపోతే మీకే ఇబ్బంది గుర్తుంచుకోవాలన్నారు. పటాన్ చెరు గడ్డ, బిఆర్ ఎస్ అడ్డా అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 5 కి 5 చైర్మన్ సీట్లు గెలిచి ప్రభుత్వానికి రాడ్ దించామన్నారు. యావత్తు తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పటాన్ చెరు వైపు చూసిందన్నారు. రేవంత్ రెడ్డి 30 వేల కోట్ల రూపాయల భూములను అమ్మాడన్నారు. బిఆర్ఎస్ హయాంలో పెట్టిన పథకాలను రేవంత్ పక్కన పెట్టారన్నారు. కళ్యాణాలక్ష్మి చెక్కు పెళ్లయి పిల్లలు పుట్టిన తర్వాత వస్తుందన్నారు. అందాల పోటీలు, బోధి భవన్ కి వందల కోట్లు ఖర్చు చేశాడన్నారు. రాహుల్ గాంధీకి డబ్బులు పంపడానికి, పక్క రాష్ట్రాల్లో యాడ్ లు ఇవ్వడానికి డబ్బులు ఉంటాయి, మూసి సుందరికరణ కోసం డబ్బులు ఉంటాయి, అంటే నీకు కమీషన్ వచ్చే వాటికి డబ్బులు ఉంటాయి... కానీ పేదలకు ఇచ్చే వాటికి డబ్బులు ఉండమన్నారు. ఔరంగజేబు జుట్టుకు టాక్స్ కట్టినట్టు...రేవంత్ భూమికి శిస్తు పెడతాడన్నారు. సిగాచి ప్రమాదంలో 54 మంది చనిపోతే రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. కంపెనీ వాళ్లే బాధిత కుటుంబాలకు డబ్బులు ఇచ్చారన్నారు. రేవంత్ ది నోరా..మోరా అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ కి ప్రజలు దూరం అవుతున్నారన్నారు. కేసీఆర్ కట్టిన ఆస్పత్రికి ఇప్పటికి ప్రారంభం చేయలేదన్నారు. పటాన్ చెరులో ఐటి పార్కు కోసం భూమి కేటాయిస్తే దాన్ని రేవంత్ అమ్మేశారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు కనురెప్ప



కొట్టేంత సేపు కూడా కరెంట్ పోలేదన్నారు. రేవంత్ రెడ్డి గుడిని.. గుడిలో లింగాన్ని మింగేట్టట్టు ఉన్నారన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో 10కి 10 సీట్లు గెలుస్తామని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీట్లు పెరిగితే అవి కూడా మేమే గెలుస్తాన్నారు. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలుస్తాం అని రేవంత్ అంటున్నారు. వన్ ఫ్లస్ వన్ ఫ్లస్ సెవెన్ అంటే 9 సీట్ల కంటే ఎక్కువ గెలిచే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ లేదా అన్నారు. రేవంత్ రెడ్డి కి ఈద్ కా జవాబ్ పత్తర్ సే దేనా అన్నట్టు సమాధానం ఇచ్చానన్నారు. ఇంతకుముందు టిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు గజమాలవేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల సోషల్ మీడియా కన్వీనర్ మరియు బిసి సెల్ చైర్మన్ ను సన్మానించిన ఎమ్మెల్యే.



**మహబూబ్నగర్, మీడియా టుడే, జూలై12:- మహబూబ్నగర్ జిల్లా**

హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బ్యాగరి అరేందర్ మరియు బీసీ సెల్ చైర్మన్ కర్రెల్ల తిరుపతయ్యలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇరువురికి శాలువాలు కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. అలాగే బీసీ సెల్ ద్వారా వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి,తన దృష్టికి తీసుకువచ్చి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ బలోపేతానికి యువత, నాయకులు కలిసికట్టుగా పనిచేయడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, యాదిరెడ్డి, టంకర కృష్ణయ్య యాదవ్, హన్వాడ మండల సోషల్ మీడియా కన్వీనర్ బ్యాగరి అరేందర్, మండల బీసీ సెల్ చైర్మన్ కర్రెల్ల తిరుపతయ్య, నాయినోని పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతయ్య, పుల్పొని పల్లి గ్రామ అధ్యక్షులు బోడ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్గా డా. శ్రీనివాసరెడ్డి పన్యాల నియామకం

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టు డే, జులై 12:** భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్గా డా. శ్రీనివాసరెడ్డి పన్యాల నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎండోమెంట్ సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అన్నవాజుఝుల సూర్యప్రకాష్, రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాసరెడ్డి పన్యాల మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. హిందూ ధార్మిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి, ధార్మిక సేవా కార్యక్రమాల నిర్వహణ, దేవాలయాల సంరక్షణతో పాటు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. అనంతరం నూతన జిల్లా జాయింట్ కన్వీనర్ డా. శ్రీనివాసరెడ్డి పన్యాల తన రాజకీయ గురువు అమీన్పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజ్ ముదిరాజ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజ్ ముదిరాజ్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, “భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ హిందూ ధార్మిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేసే కీలక విభాగం. సనాతన ధర్మ పరిరక్షణకు



అంకితభావంతో పనిచేస్తున్న ఈ విభాగంలో డా. శ్రీనివాసరెడ్డి పన్యాల సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి పార్టీకి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. వారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు” అని పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కాదించాలి




**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 12**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హిందూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు మన ఇందూర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించుచున్నమ ని జిల్లా అధ్యక్షులు నల్ల కిషన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వాటి పరిష్కారం కోసం ఈ దారుణాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ప్రధాన డిమాండ్లతో వారు ఈ ధర్నాను నిర్వహిస్తున్నామని అన్నారు.వారి డిమాండ్లు 1.పిఆర్సి నివేదికను వెంటనే ప్రకటించి 51% ఫిట్మెంట్ అమలు చేయాలి.2.పెండింగ్ లో ఉన్న 6 డిఏ లను వెంటనే విడుదల చేయాలి.3.సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్ అమలు చేయాలి.4.2003 డిఎస్సి ఉపాధ్యాయులకు వెంటనే ఓపీఎస్ అమలు చేయాలి.5.2010 డిఎస్సి తో పాటు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించాలి.6.జీవో 190 అమలు చేసి జీవో 25,ను సవరించి డిఎస్సి-2025 లో తగినన్ని ఉపాధ్యాయ పోస్టులు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి.7.జీఎచ్ఎం తో పాటు అన్ని పదోన్నతులు తక్షణమే పూర్తి చేయాలి.8.ఉపాధ్యాయుల పెండింగ్ సర్వీస్ బెనిఫిట్ వెంటనే అమలు చేయాలి.కావున జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఇందూరు జిల్లా శాఖ విజ్ఞప్తి చేశారు.

# ఇందూరులో ఘనంగా ఆర్య సమాజ్ మహా సమ్మేళనం


మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 12 :



ఆర్య సమాజాల ఆర్య మహాసమ్మేళనం ఇందూరు ఆర్య సమాజం భవనంలో ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు యజ్ఞంతో ప్రారంభమై అనేకమైన ఉద్యమస్ఫూర్తివంతమైన కార్యక్రమాలను చేపట్టారు. పలు తీర్మానాల్ని చేశారు. మూడు నెలల తర్వాత అక్టోబర్ మాసంలో బోధన్ ఆర్య సమాజంలో జిల్లా సమ్మేళనం ఏర్పాటు చేయాలని సర్వసభ్య సమావేశం చేయాలని సంకల్పించింది. రెండవ అంశము ప్రతినెల కామారెడ్డి ఆర్య సమాజంలో చివరి ఆదివారం నాడు కామారెడ్డి క్షేత్ర భాగంలో ఉన్న సమాజాలను చైతన్య పరుస్తూ సత్సంగం నిర్వహించడం. మూడవ అంశము ప్రతి ఆర్య సమాజంలో బాల వాడి కేంద్రాలను నెలకొల్పి శిక్షణ ఇవ్వాలని, వారికి సంధ్యా విధి యోగ నైతిక శిక్షణ మొదలగు అంశాలలో తర్ఫీదు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది. మరో ముఖ్య అంశము ఆర్య వీర్దల్ శాఖ ఏర్పరిచి యువకులలో మంచి సుశిక్షణ ధార్మిక భావాలతో జాతీయ భావాలను నిర్మాణం చేయాలని తీర్మానించడం జరిగింది. ప్రతి నిత్యము శాఖ నిర్వహించాలని కోరారు. శ్రావణమాసంలో ఇంటింటా యజ్ఞాలను చేయాలని, పర్యావరణహితం కోసం చెట్లను నాటాలని, ప్రతి పురోహితుడు యజ్ఞంతోపాటు ఒక మొక్కను నాటాలని తీర్మానించడం జరిగింది. మరో ముఖ్య అంశము శ్రావణి ఉపకర్మతో పాటు ఆర్య సత్యాగ్రహ బలిదాన శ్రద్ధాంజలి ఘటించుట. పాఠశాల సెలవు రోజుల్లో సదాచార బాలల శిక్షణ శిబిరాల ద్వారా వ్యక్తి నిర్మాణం చేసే అంశాలను తీర్మానం చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర బాధ్యులు డాక్టర్ ధర్మతేజ, జగన్మోహన్ రెడ్డి, రాజేశ్వర్, ధన్ పాల్ ఆర్య, వివిధ సమాజాల పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సభకు ఆర్య సమాజ అధ్యక్షులు మాంకాల విజయకుమార్, కార్యదర్శి తిరుమల శ్రీనివాస్ ఆర్య, కోశాధికారి కొత్తపల్లి శ్రీనివాస్, ఇందూరు ఆర్య సమాజ అధికారులు, ప్రణవ్ కుమార్, ఆచార్య వేద మిత్ర, యోగ సిద్ధిరాములు, సుదర్శనమణి, సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# నిశ్చితార్థ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్. మీడియా టుడే జూలై12:-



మహబూబ్‌నగర్ జిల్లా అల్లిపూర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ఆహ్వానం మేరకు నేడు కుమారుడి వివాహ నిశ్చితార్థం నగరంలోని యూనిక్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని నిశ్చితార్థ వేడుకకు ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవి నాగఫనీంద్ర గౌడ్, చిరంజీవి సంధ్యలను వారు ఆశీర్వదించారు. ఎమ్మెల్యేతొ పాటు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, నాయకులు మైత్రి యాదయ్య, బాను తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ నాయకుల అరెస్టుకు నిరసనగా స్వచ్ఛందంగా షాపుల బంద్

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూలై 12



జోహార్ నగర్ లో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని శనివారం జేఏసీ నాయకుల పిలుపు మేరకు నిర్వహించిన బంద్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను పోలీసుల అరెస్టు నిరసనగా ఆదివారం బండ్లగూడలో వాణిజ్య షాపులు స్వచ్ఛందంగా మూసి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 12



:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులోమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆశీర్వాదంతోమహమ్మద్ రహమత్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని గొప్ప నిర్ణయం తీసుకొని ఇండ్లు నిర్మిస్తున్నారు దీనికి మన మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజా గోపాల్ రెడ్డి ఆశీస్సులు పేద ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డికౌన్సిలర్స్ ఎం డి హన్నుబాయి, పాక చిరంజీవి, కో ఆప్షన్ మెంబర్స్ పస్తం గంగ రాములు ఎం డి బాబా షరీఫ్ షాది ఖానా చైర్మన్ డి ఎం కరీం ఎజాస్ పాష ఎం డి గౌష్ 17వ వార్డు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ డిపోలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 12. :



ఆర్మూర్ పట్టణంలో గల ఆర్టీసీ బస్ డిపో ఆవరణలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్ డిపో ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా 62వ ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి నిత్యం ఎంతో మందిని తమ గమ్య స్థానాలకు చేర్చే ఆర్టీసీ బస్ డిపోలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం మా అదృష్టమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే మా సంస్థ లక్ష్యమని ఇందుకోసం ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సావిత్రి, డిపో గ్యారేజ్ ఇన్చార్జి జెస్సు విజేందర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగాడమీది ప్రశాంత్, వేద రాజ్ కుమార్, జంగిడి భోజన్న, జహీర్, రాహుల్రాజ్, శ్యాంసుందర్, శేఖర్, కృషివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తా

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



తానూర్, మీడియా టుడే , జూలై 11: గత పది సంవత్సరాల పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ముధోల్ నియోజకవర్గంలో పేదలకు ఇల్లు మంజూరు కాక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం తానూర్ మండలంలోని మసల్గా తండా లో ఇద్దరు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దశలవారీగా ఇందిరమ్మ ఇల్లాలు మంజూరు చేయించి, పేదోడి స్వంత ఇంటి కల నెరవేరేలా తన వంతుగా పాటుపడతానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు మంజూరు అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని, అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తానని చెప్పారు. అదేవిధంగా మారుమూల మండలమైన తానూర్ మండల కేంద్రంలో గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హామ్ పథకంలో 140 కోట్లతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, అదేవిధంగా తానూర్ నుండి తండా వరకు రోడ్లు వేయించడం జరుగుతుందన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు మండల సర్పంచులు, నాయకులు, తండావాసులు, ఘనంగా స్వాగతించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, చిన్నారెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఇందిరమ్మ ఇండ్లు

## సొంతింటి కలను సాకారం చేస్తూ గుడిసెల లేని

## నూతన తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం



**మీడియా టుడే ఏటూరు నాగారం మండలం ములుగు జిల్లా.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది. మరోవైపు దశాబ్దాలుగా పేద కుటుంబాల జీవితాల్లో కలగానే మిగిలిపోయిన సొంతింటి కల ను నిజం చేస్తూ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. ఎన్నో ఏళ్లుగా గుడిసెల్లో, అద్దె ఇళ్లలో, వర్షానికి తడుస్తూ... చలికి వణుకుతూ... కనీస భద్రత లేకుండా జీవనం గడిపిన పేద కుటుంబాలకు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు పథకం కొత్త జీవితానికి నాంది పలుకుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల గృహనిర్మాణ వ్యయాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ప్రభావానికి నిలువెత్తు నిదర్శనం ములుగు జిల్లా....స్థానిక మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే అత్యధిక ఏజెన్సీ ప్రాంతంగా గుర్తింపు పొందిన ములుగు జిల్లాకు ఐదు వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గిరిజన గుడాల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. వీటిలో ఇప్పటికే 1,315 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు పూర్తి చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారు. మంత్రి ప్రత్యేక చొరవ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనం. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం "గుడిసెలు లేని తెలంగాణ" లక్ష్యంగా ప్రతి అర్హత కలిగిన కుటుంబాన్ని గుర్తిస్తూ నిరంతర ప్రక్రియగా ఇళ్ల మంజూరు కొనసాగుతోంది. ఈ విజయానికి మరో ప్రత్యేక కోణం రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చూపుతున్న ప్రత్యేక చొరవ. తన సొంత నియోజకవర్గమైన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన కుటుంబాలకు శాశ్వత నివాస భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. దానికి ఉత్తమ ఉదాహరణ రాఘవపట్నం--ఇప్పలగడ్డ ప్రాంతం. ఈ ఏజెన్సీ గ్రామపంచాయతీని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి 90 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడమే కాకుండా, అక్కడ నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల సముదాయానికి లబ్ధిదారులే స్వచ్ఛందంగా "సీతక్క కాలనీ" అని పేరు పెట్టుకోవడం ప్రజా ప్రభుత్వంపై, మంత్రి సీతక్కపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనం. కొండాయి గ్రామం పేరు వినగానే జంపన్న వాగు వరదల కారణంగా గతంలో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు గుర్తుకొస్తాయి. అలాంటి ప్రమాదకర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించాలనే ఉద్దేశంతో సురక్షిత ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కొత్త జీవితం అందించిన ఘనత కూడా ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది. మొదటి విడత విజయవంతంగా కొనసాగుతుండగానే, రెండో విడతలో కూడా ములుగు జిల్లాలో 3,430 గుడిసెలు ఉన్నట్లు అధికారుల గుర్తింపులోకి రావడంతో ఆయా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబానికి కూడా తాత్కాలిక నివాసం లేకుండా ఉండకూడదనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు సరైన ఇల్లు లేకపోవడం వల్ల సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవి. ముఖ్యంగా యువతి, యువకులకు పెళ్లి సంబంధాలు వచ్చినా "సొంత ఇల్లు లేదు" అనే కారణంతో సంబంధాలు తిరస్కరించబడిన పరిస్థితులు ఉండేవి. కానీ నేడు ఇందిరమ్మ ఇల్లు ఉండటం ఒక కుటుంబ గౌరవానికి ప్రతీకగా మారింది. గతంలో "పెళ్లి చేసి చూడు... ఇల్లు కట్టి చూడు..." అనే సామెత ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం ఆ సామెతకే కొత్త అర్థం తీసుకొచ్చింది. సొంతింటి నిర్మాణం ఇక ధనవంతులకే పరిమితం కాదని, పేద కుటుంబాల కల కూడా సాకారం అవుతుందని ఇందిరమ్మ ఇండ్లు నిరూపిస్తున్నాయి. ఇది కేవలం గృహనిర్మాణ పథకం మాత్రమే కాదు... పేదవాడి జీవితాన్ని మార్చే సామాజిక విప్లవం. భద్రమైన నివాసం, కుటుంబానికి గౌరవం, మహిళలకు రక్షణ, పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తూ పేదల జీవితాల్లో శాశ్వత మార్పుకు నాంది పలుకుతోంది. శాబ్దాలుగా పేదవారి కలను నిజం చేసి, గుడిసెల్లో బతికిన కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించిన ఘనత నేడు ప్రజా ప్రభుత్వానికే దక్కుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ...రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశిస్తూ ముందుకు సాగుతున్నారు. గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్లు కీలక మైలురాయిగా నిలుస్తాయని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు.

**లబ్ధిదారుల మాటల్లో...**

రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగడ్డ పైలెట్ ప్రాజెక్టు గ్రామానికి చెందిన తడండ్ల సుజాత మాట్లాడుతూ, "మాది పూర్తిగా గిరిజన గ్రామం. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూశాం. మేము ఎప్పటికైనా సొంత ఇల్లు కట్టుకుంటామా అనే నిరాశలో ఉండేవాళ్లం. కానీ ప్రజా ప్రభుత్వం, మా స్థానిక మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల వ్యయంతో డబుల్ బెడ్‌రూమ్ తరహాలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం మా కుటుంబానికి ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇప్పుడు మా సొంతింటిలో గౌరవంగా జీవిస్తున్నాం" అని ఆనందం వ్యక్తం చేశారు. గోవిందరావుపేట మండలానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు తాటి శిరీష మాట్లాడుతూ, "మాకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. సొంత ఇల్లు లేకపోవడం వల్ల వారి భవిష్యత్తుపై ఎప్పుడూ ఆందోళన ఉండేది. మేముంటున్న పాత ఇల్లు ఎప్పుడు కూలిపోతుందో అనే భయంతో పిల్లలతో రోజులు గడిపాం. ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో శాశ్వత నివాసంగా పక్కా ఇల్లు మంజూరు చేయడంతో ఇప్పుడు మా కుటుంబం సురక్షితంగా, సంతోషంగా జీవిస్తోంది. మా పిల్లల భవిష్యత్తుపై కూడా ధైర్యం వచ్చింది. ఈ అవకాశం కల్పించిన ప్రజా ప్రభుత్వానికి, మా మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు. "ప్రతి పేద కుటుంబానికి సొంతింటి హక్కు...పేదవాడి ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ అసలు లక్ష్యం...అదే ఇందిరమ్మ ఇండ్ల విజయగాథ..."మీడియా టుడే

# ములుగులో హిందూ వాహిని తొలి జిల్లా కమిటీ ప్రకటన

## అధ్యక్షుడిగా వైనాలా సంపత్



ములుగు జులై12(మీడియా టుడే)

ములుగు జిల్లా కేంద్రంలో హిందూ వాహిని సంస్థ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. జిల్లాలో మొట్టమొదటిసారిగా హిందూ వాహిని అధికారిక కమిటీని శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక సమావేశానికి హిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై, నూతన కమిటీ సభ్యుల వివరాలను అధికారికంగా వెల్లడించారు. నూతన కార్యవర్గ వివరాలు:జిల్లా సంయోజక్ (అధ్యక్షులు): వైనాలా సంపత్సహ సంయోజకులు (ఉపాధ్యక్షులు): గంగుల రాజకుమార్, పొన్నాల సాగర్, మార్త ప్రవీణ్యువ సంయోజక్: పొన్నాల శివాజీయువ సహ సంయోజక్: హర్షవర్ధన్పట్టణ సంయోజక్: పున్నం రంజిత్పట్టణ సహ సంయోజకులు: పిట్టల యశ్వంత్, బను, మాలోతు రాకేష్ముఖ్య అతిథుల సందేశం:ఈ కమిటీ ప్రకటన కార్యక్రమానికి హిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర సంపర్క్ ప్రముఖ్ రూపిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, మరియు రాష్ట్ర యువ సంపర్క్ ప్రముఖ్ పైతరి రాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో సనాతన ధర్మ రక్షణ, హిందూ సమాజ ఐక్యత మరియు యువతలో సేవాభావాన్ని పెంపొందించడానికి ఈ కమిటీ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ధన్యవాదాలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు:జిల్లా సంయోజక్ గా ఎన్నికైన వైనాలా సంపత్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ అపారమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా హిందూ వాహిని పటిష్టతకు, ధర్మ రక్షణ కార్యక్రమాలకు కార్యవర్గ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు హిందూ బంధువులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు

# పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఇందిరమ్మ ఇండ్లు

**ములుగు జిల్లా జులై12(మీడియా టుడే)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షలతో పక్కా ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. ములుగు జిల్లాలో స్థానిక మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవతో 5 వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా, ఇప్పటికే 1,315 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు పూర్తి చేశారు. రాఘవపట్నం--ఇప్పలగడ్డ ప్రాంతంలోని పైలెట్ ప్రాజెక్టులో 90 మంది గిరిజన కుటుంబాలకు ఇళ్లు కేటాయించగా, ఆ కాలనీకి లబ్ధిదారులే "సీతక్క కాలనీ" అని పేరు పెట్టడం విశేషం. మొదటి విడత విజయవంతంగా కొనసాగుతుండగా, రెండో విడతలో గుర్తించిన 3,430 గుడిసెల కుటుంబాలకు కూడా ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందిరమ్మ ఇండ్లు కేవలం గృహ నిర్మాణ పథకం మాత్రమే కాదు.. పేద కుటుంబాలకు శాశ్వత నివాసం, భద్రత, ఆత్మగౌరవాన్ని అందించే సామాజిక విప్లవంగా నిలుస్తోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పథకం అమలుపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు



# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా జులై12(మీడియా టుడే)**



ములుగు కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ప్రాజెక్టు సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు మంత్రుల పర్యటన సమావేశానికి హాజరు కావలసిఉంటుందని, సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమము ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో తెలియజేశారు.

# సాయిబాబా దేవాలయంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

## 80 మంది శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలింపు

### ఏటూరునాగారం సాయిబాబా ఆలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్

**ములుగు జిల్లా ఏటూరునాగారం, జూలై12(మీడియా టుడే)**





ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో, శంకర ఐ హాస్పిటల్ సహకారంతో, రాహుల్ ఐ ఫౌండేషన్ ప్రోత్సాహంతో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందిసాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కుమారుడు పెండ్యాల పవన్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏటూరునాగారం మండలంతో పాటు పరిసర ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన పరీక్షల్లో 80 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. వారికి భోజన వసతి కల్పించి, ప్రత్యేక బస్సు ద్వారా హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్‌కు ఉచిత శస్త్రచికిత్స కోసం పంపించినట్లు సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి నెలా ఒక రోజు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ఇప్పటికే 800 మందికి పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేయించి, వారికి చూపు ప్రసాదించినట్లు ఆయన తెలిపారు. ఉచిత కంటి పరీక్షల సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రతి నెలా నిర్వహించే ఉచిత కంటి పరీక్షలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర ఐ హాస్పిటల్ వైద్య బృందం, రాహుల్ ఐ ఫౌండేషన్ చైర్మన్ రాహుల్, దేవాలయ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం రైతుల ఎదురుచూపు

## వర్షాకాలంలోనూ భానుడి భగభగ



**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 12**

వర్షాకాలం మొదలై రోజులు గడుస్తున్నా చిన్నంబావి మండలంలో భానుడి ప్రతాపం ఏమాత్రం తగ్గడం లేదు. ఆదివారం మధ్యాహ్నం మండిన ఎండలతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. అత్యవసర పనులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వెనుకాడారు. ఈ కాలంలో మేఘావృత వాతావరణం, చిరుజల్లులు ఉండాల్సి ఉండగా.. అందుకు భిన్నంగా భానుడు భగభగ మండుతున్నాడు. ఎండ తీవ్రతతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చల్లని పానీయాల దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. మరోవైపు వర్షాలు లేక ఉక్కపోత పెరగడంతో ప్రజలు అల్లాడుతున్నారు. సాగు పనులు ఆలస్యమవుతుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాకాలంలోనూ ఎండాకాల వాతావరణం కొనసాగుతుండటంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# ముప్పై ఏళ్ల పండుగ

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### పట్టు వస్త్రాలతో ఉపాధ్యాయులకు నారికేళ సన్మానం

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 12)**



30 ఏళ్ల అనుభవాలను నెమరేసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1996-97 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పట్టణంలోని అనంత ఫంక్షన్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళతాళాలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శాలువా, పూలమాలలతో పట్టు వస్త్రాలు పండ్లు ఫలహారాలు నారికేలలతో ఘనంగా సన్మానం చేశారు. ముప్పై ఏళ్ల తర్వాత చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తించుకొని వారిని స్వయంగా తీసుకొచ్చి ఇలా సన్మానించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, మా జీవితంలో ఇది ఒక తీపి గుర్తుగా గుర్తించుకుంటామని ఉపాధ్యాయులు తమ సంతోషం వెలిబుచ్చారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# భక్తి పారవశ్యంలో ఇటిక్యాల.. సర్పంచ్ స్వయంగా బోనం ఎత్తుకోవడం విశేషం

**జగదేవపూర్:జూలై12,(మీడియా టుడే)**



జగదేవ్‌పూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామదేవతల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగలో గ్రామ సర్పంచ్ దీన రాజలింగం స్వయంగా బోనం ఎత్తుకుని గ్రామదేవతలకు మొక్కులు చెల్లించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ దీన రాజలింగం మాట్లాడుతూ, గ్రామదేవతల పండుగను విజయవంతం చేసేందుకు సహకరించిన గ్రామ ప్రజలు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించి సహకరించడం అభినందనీయమన్నారు. ఇదే ఐక్యతా స్ఫూర్తితో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

**మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో రైలు కిందపడి యువకుడు మృతి. మృతుడు ఆత్మకూరు(ఎం)మండలం సారగండ్లగూడెం సర్పంచ్ చలమయ్య పెద్ద కుమారుడు నవీన్(35)గా గుర్తింపు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బాధిత కుటుంబాన్ని ఎల్.ఓ.సి అందించిన ఎమ్మెల్యే

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 12 :**



నిజామాబాద్ నియోజకవర్గంలోని పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని, అవసరమైన వారికి నిమ్స్?లో ఎల్.ఓ.సి అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో ఆదివారం బాధిత కుటుంబానికి ఎన్.ఓ.సి అందజేశారు. ఎన్.ఓ.సి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూస్తున్నారని, ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్.ఓ.సి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. నగరంలోని ఆటో నగర్?కు చెందిన మూడున్నరేళ్ల బాలిక ఉమ్మే కుర్సుం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్?లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్.ఓ.సి ని వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. హైదరాబాద్?లోని ఎయిమ్స్?లో అత్యాధునిక సేవలు అందుబాటు వచ్చాయన్నారు. పేదలు దీర్ఘకాలిక వైద్య సమస్యలు ఉన్నవారు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్?కి వెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లతో నిర్మించి, పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. 132 మంది ప్రొఫెసర్లు, 133 మంది సీనియర్ డాక్టర్లు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియం చేసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

### రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు డిమాండ్

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 12:**



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (సిపిఎం) చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల పరిధిలోని పెద్దకొండూరు గ్రామంలోని దళితవాడలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిశీలించి నమోదు చేశారు. సర్వేలో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు త్రాగునీటి కోసంగ్రామపంచాయతీ త్రాగే నీళ్లు అయినా ఒక్క క్యాన్‌కు కొన్ని డబ్బులు చెల్లించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని నిరుపేదలైన దళితులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,వీధి దీపాలు వంటి మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద దళిత కుటుంబాలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని, కొంతమందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కొంత డబ్బు అప్పు తెచ్చి పెట్టిన ఇంకా ఈ డబ్బులు రాక చానా ఇబ్బంది పడుతున్నారు అర్హులైన వారికి పింఛన్లు అందించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని గ్రామ ప్రజలు కోరారు. అలాగే గ్రామంలోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు మంజూరు చేసి,ఉపాధి పనులు కల్పించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు మాట్లాడుతూ, మండల అధికారులు గ్రామ పాలకవర్గం వెంటనే స్పందించి పెద్దకొండూరు గ్రామ ప్రజలు,ఎదుర్కొంటున్న తాగునీరు,మౌలిక వసతులు,గృహాలు, పింఛన్లు,ఉపాధి హామీ వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గ్రామ ప్రజలను సమీకరించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అధ్యక్షులు చింతల సుదర్శన్ యాట బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మానే సాలయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు జక్కిడి దేవేందర్ రెడ్డి శాఖ కార్యదర్శి జెక్కిడి రమణారెడ్డి పార్టీ నాయకులు జక్కిడి అంజిరెడ్డి జక్కిడి బాల్రెడ్డి గూడూరు మురళీధర్ రెడ్డి సంజీవ రమేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గండని లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పర్శరాం కుటుంబానికి బియ్యం అందజేత - బత్తిని స్వామి గౌడ్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 12 :**



రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన మామిడి పర్శరాం ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా బత్తిని స్వామిగౌడ్ 50 కిలోల బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిల్లమీది పరశురాం, ఏనుగుల లింగారెడ్డి, ఉత్కం పరశురాం, కత్తి వీరయ్య, చెర్ల శ్రీనివాస్, కొమ్ము కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు గద్వాల జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 12)**



సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో339.39 కోట్ల రూపాయలు వ్యయంతో రహదారి అభివృద్ధి పనులు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరైతునట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిలలో చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి, సింగిల్ విండో, వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఆలయ కమిటీ డైరెక్టర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , రైతులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# రహదారుల విస్తరణ ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి ఎమ్మెల్యేలకు సన్మానం

### సన్మానించిన ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్

**మీడియా టుడే, జూలై12/ఆలేరు ఆర్సీ:**







యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఆలేరు నియోజకవర్గ రహదారుల విస్తరణ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వచ్చిన తెలంగాణ రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మరియు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఆదివారం రోజు మర్యాదపూర్వక కలిసి వారిని సన్మానించిన ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియమ్మ మార్కు,పస్తం ఆంజనేయులు, జట్ట నీరజ-సిద్ధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

## మర్కుక్ మండల తాసిల్దార్ సరిత



**మర్కూక్ జులై 12 (మీడియా టు డే )**


మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని మర్కుక్ మండల తాసిల్దార్ సరిత,అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తైందని, బీఎల్ఓల వారీగా ఫారాల డిజిటలైజేషన్ కూడా వేగంగా కొనసాగుతోందని తెలిపారు. మండలంలోని ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడడమే మండల యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు. దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ,దేశంలో ప్రతి అర్హుడైన ఓటరుకు ఒకే చోట ఓటు హక్కు ఉండాలనేదే ఎన్నికల సంఘం ఉద్దేశమని, ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వే సందర్భంగా బీఎల్వోలకు బీఎల్ఏలు పూర్తి సహకారం అందించాలని, బీఎల్వోలు అందజేసిన ఫారాలను సకాలంలో నింపడంతో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దావరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎలక్ట్రీషన్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నికోలా టెస్లా జయంతి వేడుకలు




**హైదరాబాద్ జూన్ 12 (మీడియా టుడే):**

రామంతపూర్‌లోని కమిటీ హాల్లో తెలంగాణ ఎలక్ట్రికల్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత విద్యుత్ శాస్త్రవేత్త నికోలా టెస్లా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ఎలక్ట్రికల్ అసోసియేషన్ల ప్రతినిధులు, ప్రైవేట్ ఎలక్ట్రీషన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నక్క యాదగిరి మాట్లాడుతూ, ప్రతి ఎలక్ట్రీషన్ వైర్మన్ పర్మిట్‌తో పాటు సూపర్వైజర్ పర్మిట్ కూడా పొందాలని పిలుపునిచ్చారు. ఉదయ భాస్కర్ మాట్లాడుతూ, ==1, ఔ=2 విధానాన్ని తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. జేఏసీ నాయకుడు కొండ బాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రీషన్లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేమాల బెనర్జీ, వై. వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్, రఘు, హరీష్, సామల శ్రీకాంత్ రెడ్డి, లాలు బాబు, ఆదినారాయణ తదితర నాయకులతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ఎలక్ట్రికల్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ హైకోర్ట్ అడ్వకేట్స్

తెలంగాణ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి ని ఉ హైకోర్ట్ సీనియర్ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి బాలకిష్టి ని మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా టుడే జాతీయ తెలుగు దినపత్రిక ఉ అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సోషల్ మీడియా (ఆంధ్రప్రదేశ్ ఉ తెలంగాణ) కన్వీనర్ బాపట్ల కృష్ణమోహన్.

## పరకాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి

**భూపాలపల్లి మీడియా టుడే జూలై 12**



హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠా మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా. చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, దేశం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు.భక్తి, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరిబాధ్యతఅనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డిభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇళ్లు వరంలాంటిది

## పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి

**?కుల్కచర్ల (మీడియా టుడే) జూలై12:**



ఇంద్రమ్మ ఇళ్లు వరంలాంటిదని పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ లో లబ్ధిదారుని ఇంద్రమ్మ ఇళ్లు గృహప్రవేశాంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..ఇంద్రమ్మ ఇళ్లు వరంలాంటిది, ప్రజాపాలనలో అందరికీ న్యాయం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆంజనేయులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య ,కృష్ణారెడ్డి, మాజి ఎంపిపి అంజలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, చెలిమిల్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి ఎలక్ట్రిక్ పారిశుద్ధ్య వాహనాన్ని అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ జూలై : 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ మేజర్ గ్రామపంచాయతీ కి గ్రామంలోని పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహిం చేందుకు కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వలిగొండ గ్రామ పంచాయతీకి ఎలక్ట్రిక్ పారిశుద్ధ్య వాహనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ వాహనం వినియోగం వల్ల గ్రామ పంచాయతీపై ఇంధన, నిర్వహణ వ్యయ భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్ బత్తిని నాగేష్ బీసీ సంఘం యాదగిరి ఊరు వెంకటేశం ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన చందుపట్ల కీర్తి రెడ్డి.



**భూపాలపల్లి మీడియా టుడే జూలై12:**

జిల్లాకేంద్రంలోనిసింగరేణి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదివారం పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి. సింగరేణి ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిట్యాల ఓదెలు, బత్తుల రాజం , కనికి రెడ్డిలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని కోరారు.బాధితులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్,నాయకులు నేరెళ్ల శంకర్, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు

**రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**లిరూ.10 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి"**

**లిలితెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యావ్యవస్థను బ్రతికించి**

**రూ.10వేలకోట్ల పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి"**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి . మీడియా టుడే 12 :**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అధ్యక్షతన హన్మకొండలోని హరిత కాకతీయలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనిమాట్లాడుతూఈ యొక్క రౌండ్ టేబుల్ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఉంది అని ఆయన సందర్భంగా అన్నారు.ఇప్పటికే మనం చేయాల్సిన ప్రయత్నాలు చేశాం,ఇక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసే సమయం ఆసన్నమైంది అన్నారు.విద్యాసంస్థల యాజమాన్యాలు చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేసి చివరికి కోర్టుని ఆశ్రయించారు అని తెలిపారు.ప్రభుత్వం కోర్టు కి చెప్పింది ఆగస్టు 15 వరకు అన్ని పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని చెప్పింది అన్నార.మనం కూడా ఇంకొంత ఓపికతో చూద్దామన్నారు.ఒక్క యువకుడు,రాష్ట్రంలో ఒక్క మార్పు తీసుకొస్తానని విశ్వాసం కలిగిస్తే ప్రజలు అవకాశం ఇచ్చారు. చాలా మంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేశారు.ఈయన మొదటి ముఖ్యమంత్రి కాదు, ఈయన చివరి వాడు కూడా కాదు, ముఖ్యమంత్రి అనేవారు సమాజానికి ఒక్క దిక్సూచి కావాలి అన్నారు.మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఒక్క మాట చెప్పారు.ముఖ్యమంత్రి ఒక్క మాట చెపితే ఆ నిమిషం అది ఒక్క జీవో రూపంలో అమలు కావాలి అని చెప్పారు.కానీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే తీరు చూస్తే ఒక్క వీధి రౌడీలా, సమాజంలో అందరిని ఒక్క చిన్న చూపు చూసే వ్యక్తులుగా ఈ రోజు మాట్లాడుతున్నాడు అన్నారు.చాలా బాధ కలుగుతుంది.తెలంగాణ రాష్ట్రాన్ని మనం అందరం కూడా జెండాలు వేరైన, వేదికలు వేరైన మనందరి ఎజెండా ఒక్కటే తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడమే మన లక్ష్యం అన్నారు.ఈ రోజు ఎవరు అయ్యారు ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై రైఫిల్ ఎక్కు పెట్టి కాలుస్తా అన్న వ్యక్తి నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అని అన్నారు.కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోతే మేము జీతాలు ఎలా ఇవ్వాలి, విద్యాసంస్థలు ఎలా నడపాలి అంటే విద్యాసంస్థలపై రైడ్ చేయిస్తూ వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు అన్నారు.ఒక ముఖ్యమంత్రి సెటిల్మెంట్ మాట్లాడుతున్నాడు అంటే ఏ రకంగా రాష్ట్ర పరిపాలన జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.ఈ రాష్ట్రంలో జరుగుతున్న తంతు మొత్తం మేనేజ్మెంట్ ప్రక్రియనే జరుగుతుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే నాయకులు ముఖ్యమంత్రిగా ఉండాలి అన్నారు.కచ్చితంగా కార్యచరణ ఉండాలి ఈ ప్రభుత్వం యొక్క మెడలు వంచి ఫీజు రీయింబర్స్మెంట్ రూపాయితో సహా వసూలు చేయాలి అన్నారు.ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పూర్తి విరుద్ధంగా పరిపాలన కొనసాగుతుంది కాబట్టి మనమందరం కూడా ప్రజాస్వామ్యం ఉండాలని కోరుకునే వాళ్ళం కాబట్టి మనం బానిసత్వాన్ని కోరుకోవట్లేదు. నియంతృత్వాన్ని కోరుకోవడం లేదు కాబట్టి ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా కార్యచరణ ఉండాలి అన్నారు.కానీ నేటి సమాజంలో పోరాటాల మీద పట్టు తగ్గిందేమోనని అనుమానం కలుగుతుంది.గతంలో ఎక్కడ అన్యాయం జరిగిన విద్యార్థులు ముందుండి నాయకత్వం వహించేది.కానీ వారిలో ఈరోజు ఆ పోరాట పటిమా కనపడడం లేదు అన్నారు.అధికారం అనేది శాశ్వతం కాదు అధికారం అనేది వస్తుంటుంది పోతుంటుంది కానీ మనం చేసే పనులతో మన పేరు చరిత్రలో రాయబడుతుంది అన్నారు.అన్న నా వర్గాలు పేద ప్రజలు ఉన్నత విద్య అభ్యసించాలని ఉద్దేశంతోనే స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ కార్యక్రమాన్ని చేపట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన మహానేత అదేవిధంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాల్లో ఒక మార్పు తీసుకొచ్చిన శక్తిగా చరిత్రలో ఏ రకంగా వారి పేరు ఉందో దానికి భిన్నంగా రేవంత్ రెడ్డి పేరు ఉంటది అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు అని తెలిపారు.ప్రజలు నీకు ఒక అవకాశం ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఉన్నటువంటి సమయాని అయిన ఒక్క చక్కని ఆలోచన చేసి ఈ రోజు రాష్ట్రంలోని అణగారిన వర్గాల, పేద వర్గాల విద్యార్థులకు అన్యాయం చేయకుండా ఈ రోజు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే మంజూరు చేయించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహాకారం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



**మహబూబ్‌నగర్. మీడియా టుడే జులై12:–**

మహబూబ్ నగర్ నగరంలోని లక్ష్మి నగర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై దేవాలయ ముఖద్వారం (టెంపుల్ ఆర్చ్) ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన నిర్వాహకులు, కాలనీ వాసులను ఆయన అభినందించారు. దేవాలయ అభివృద్ధి పనులకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, తిరుమల వెంకటేష్, పెద్దగొల్ల నరసింహులు, కె.కిరణ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు ఎస్.సత్యనారాయణ, పి.శంకర్, జి.సుదర్శన్ బాలకృష్ణ నాయకులు మైత్రి యాదయ్య, ఇమ్మడి పురుషోత్తం, గంజి ఆంజనేయులు, ప్రసాద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వి ఈవెంట్ హాల్‌లో రిటైర్డ్ తహసీల్దార్ మదన్ మోహన్

# ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 12 )**

గద్వాల పట్టణానికి చెందినమదన మోహన్ తాసిల్దార్ పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేశారు కార్యక్రమంలో పాలమూరు ఎంపీ డీకే అరుణ ముఖ్యంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేస్తున్న సమయంలో మదన్మోహన్ నా వద్ద చాలా కాలం పని పనిచేయడం జరిగిందన్నారు ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయాలని నియోజకవర్గం గురించి పూర్తిగా అవగాహన ఉన్న వారు కావాలని మధు ను నియమించుకోవడం జరిగిందనారు 13 ఏళ్ల పాటు పీఏ గా పని చేశారు. సీన్సియర్ గా, కమిట్మెంట్ తో పని చేసేవారు.ప్రాజెక్టులు, రోడ్లు,స్కూల్ బిల్డింగ్ లు నిర్మాణం అతి తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి పని గద్వాలలో చేయడం జరిగిందనారు ఈ ప్రాంతానికి అవసరం ఉన్న అన్ని పనులు దాదాపుగా మంత్రి హోదాలో పూర్తి చేశాం.అందరిని సమన్వయం చేసి ప్రోగ్రామ్స్ విజయవంతం చేయడంలో మధు ముఖ్య పాత్ర పోషించారు.మంత్రిగా పని చేసిన సమయంలో జిల్లాలో ప్రతి గ్రామానికి రోడ్లు వేయించడం జరిగింది. అప్పుడు మేము వేసిన రోడ్లే తప్ప కొత్త మళ్ళీ వేయలేదు.ఉద్యోగ జీవితంలో చిన్న మచ్చ లేకుండా,ఎటువంటి ఆరోపణలు లేకుండా ఉద్యోగ విరమణ చేశారు. జోగులాంబ గద్వాల, వనపర్తి,రంగారెడ్డి జిల్లాల ప్రజలకు వారు సేవలు అందించారనీ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, బాబుల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



# జై భీమ్ నినాదాలతో మారుమోగిన చుంచుపల్లి

**మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అంబేద్కర్ మహావిగ్రహ ఆవిష్కరణ**

**హౌసింగ్ బోర్డు కాలనీ జనసంద్రం.. వేలాది మంది సమక్షంలో చారిత్రక వేడుక**

**అంబేద్కర్ ఆశయాలే సమసమాజ నిర్మాణానికి దిక్సూచి -- మంత్రి వివేక్ వెంకటస్వామి**




**చుంచుపల్లి, జూలై 12 వినోద్ మీడియా టుడే**

చుంచుపల్లి మండలం నందా తండా గ్రామపంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ ఆదివారం చారిత్రక వేడుకకు వేదికగా నిలిచింది. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహాన్ని తెలంగాణ కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఘనంగా ఆవిష్కరించారు. జై భీమ్ నినాదాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, భారీ ర్యాలీలతో హౌసింగ్ బోర్డు కాలనీ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో కార్యక్రమ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. విగ్రహావిష్కరణకు ముందు మంత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన భారీ ర్యాలీలో మహిళలు, యువత, విద్యార్థులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "జై భీమ్" నినాదాలతో హౌసింగ్ బోర్డు సెంటర్ మారుమోగింది.బహిరంగ సభలో మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమాన అవకాశాలను కల్పించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరిస్తేనే సమానత్వ భారత నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. విద్య, చైతన్యం, ఐక్యతతో యువత సమాజ మార్పుకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డు అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, స్థానిక ప్రజల సహకారం, దాతల ఉదార విరాళాలు, యువత అంకితభావంతో ఈ విగ్రహాన్ని నిర్మించామని తెలిపారు. భావితరాలకు అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను చేరవేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షుడు తుంపూరి శివ, కార్యదర్శి తాండ్ర వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, జిల్లా టీం కన్వీనర్ దాసరి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతోటి పాల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. షాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, విద్యానగర్ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి, నందా తండా సర్పంచ్ మాలోత్ బలరాం, చుంచుపల్లి సర్పంచ్ వీరన్న, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, యువజన, మహిళా సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, అలాగే బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి విగ్రహ స్థాపన కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది

## కోతుల బెడదకు వినూత్న పరిష్కారం



**రాయికల్-మీడియా టుడే-జూలై 11:**
రాయికల్ మండలం భూపతిపూర్ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో కోతుల బెడదతో భక్తులు, ఆలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఆలయ నిర్వాహకులు పెద్దపులి వేషధారణతో కోతులను భయపెట్టే ప్రయత్నం చేసారు. పెద్దపులి పుర్రెను ఆలూరు గ్రామానికి చెందిన లాల్చావులు పెద్ద రాజన్న ఆలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కప్పతల్లి ఆట..



**రాయికల్-మీడియా టుడే-జూలై 12:**
రాయికల్ పట్టణంలో ?శివాజీ రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కప్పతల్లి ఆట ఆడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని వానదేవుడిని వేడుకున్నారు. రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పట్టణంలోని పెద్ద పోచమ్మ దేవాలయం, ప్రాచీన ఆలయంలోని పంచముఖ లింగేశ్వరుడు, అలాగే భీమన్న దేవాలయంలో స్వామివార్లకు భక్తిశ్రద్ధలతో జలాభిషేకాలు నిర్వహించారు. ప్రకృతి కరుణించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శివాజీ రైతు యువజన సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్, కడపటి రాజేందర్, జిల్లాల గంగారెడ్డి, మల్లారెడ్డి, గంగారెడ్డి, మైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎమ్‌జీఈ పరీక్షలో ప్రతిభ కనబర్చిన రాయికల్ యువతి

**రాయికల్-మీడియా టుడే-జూలై 12:**



రాయికల్ పట్టణానికి చెందిన చెందిన బత్తిని జలపతి గౌడ్ భారతిల కుమార్తె బత్తిని అమూల్య అమెరికాలో వైద్య విద్యను పూర్తి చేసి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ లో తొలి ప్రయత్నంలోనే అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. దీంతో భారతదేశంలో వైద్య వృత్తిని నిర్వహించేందుకు అర్హత సాధించింది. తన మాతృదేశమైన భారతదేశంలోనే ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఎఫ్ఎమ్‌జీఈ పరీక్షకు హాజరై విజయాన్ని అందుకోవడంపై ప్రముఖ రచయిత వేముల ప్రభాకర్ గౌడ్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ వాసులు అమూల్యకు అభినందనలు తెలిపారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జట్టుకు ఆర్థిక తోడ్పాటును అందించిన బలరామ్ యాదవ్



**శేరిలింగంపల్లి జులై 12:** శేరిలింగంపల్లి నియోజకవర్గం: మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జట్టు ఉప్పల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక పీసీఎల్.6 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న సందర్బంగ మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జట్టుకు కాంగ్రెస్ సీనియర్ లీడర్ బలరామ్ యాదవ్ ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు బలరామ్ యాదవ్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఉత్సాహాన్ని నింపుతాయని, స్థానిక అసోసియేషన్ జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ10,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి జులై 12:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం: శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూనగర్ లో స్థానిక నాయకులు దేవులపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రీ వేద మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేద మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏం.డి అరవింద్ రెడ్డి, డాక్టర్ పూర్ణిమ, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, నర్సింహా, హరి, ప్రదీప్, మహేందర్ సింగ్, రవీందర్, సైదులు యాదవ్, సలీం, సల్మాన్, షైబాజ్, రవీందర్, రఘు, సూరి, రాజేష్, వినయ్, నాందేవ్, హాస్పిటల్ వైద్య సిబ్బంది స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన
# ఇందిరమ్మ ఇండ్లు..

### సొంతింటి కలను సాకారం చేస్తూ గుడిసెల లేని నూతన తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం





**ప్రత్యేక కథనం. ములుగు జిల్లా.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది. మరోవైపు దశాబ్దాలుగా పేద కుటుంబాల జీవితాల్లో కలగానే మిగిలిపోయిన సొంతింటి కల ను నిజం చేస్తూ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. ఎన్నో ఏళ్లుగా గుడిసెల్లో, అద్దె ఇళ్లలో, వర్షానికి తడుస్తూ... చలికి వణుకుతూ... కనీస భద్రత లేకుండా జీవనం గడిపిన పేద కుటుంబాలకు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు పథకం కొత్త జీవితానికి నాంది పలుకుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల గృహనిర్మాణ వ్యయాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ప్రభావానికి నిలువెత్తు నిదర్శనం ములుగు జిల్లా....స్థానిక



మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే అత్యధిక ఏజెన్సీ ప్రాంతంగా గుర్తింపు పొందిన ములుగు జిల్లాకు ఐదు వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గిరిజన గుడాల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. వీటిలో ఇప్పటికే 1,315 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు పూర్తి చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారు. మంత్రి ప్రత్యేక చొరవ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనం. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం "గుడిసెలు లేని తెలంగాణ" లక్ష్యంగా ప్రతి అర్హత కలిగిన కుటుంబాన్ని గుర్తిస్తూ నిరంతర ప్రక్రియగా ఇళ్ల మంజూరు కొనసాగుతోంది. ఈ విజయానికి మరో ప్రత్యేక కోణం రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చూపుతున్న ప్రత్యేక చొరవ. తన సొంత నియోజకవర్గమైన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన కుటుంబాలకు శాశ్వత నివాస భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. దానికి ఉత్తమ ఉదాహరణ రాఘవపట్నం--ఇప్పలగడ్డ ప్రాంతం. ఈ ఏజెన్సీ గ్రామపంచాయతీని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి 90 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడమే కాకుండా, అక్కడ నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల సముదాయానికి లబ్ధిదారులే స్వచ్ఛందంగా "సీతక్క కాలనీ" అని పేరు పెట్టుకోవడం ప్రజా ప్రభుత్వంపై, మంత్రి సీతక్కపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనం. కొండాయి గ్రామం పేరు వినగానే జంపన్న వాగు వరదల కారణంగా గతంలో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు గుర్తుకొస్తాయి. అలాంటి ప్రమాదకర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించాలనే ఉద్దేశంతో సురక్షిత ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కొత్త జీవితం అందించిన ఘనత కూడా ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది. మొదటి విడత విజయవంతంగా కొనసాగుతుం డగానే, రెండో విడతలో కూడా ములుగు జిల్లాలో 3,430 గుడిసెలు ఉన్నట్లు అధికారుల గుర్తింపులోకి రావడంతో ఆయా కుటుంబాలకు కూడా ఇందిర మ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబానికి కూడా తాత్కాలిక నివాసం లేకుండా ఉండకూడదనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు సరైన ఇల్లు లేకపోవడం వల్ల సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవి. ముఖ్యంగా యువతి, యువకులకు పెళ్లి సంబంధాలు వచ్చినా "సొంత ఇల్లు లేదు" అనే కారణంతో సంబంధాలు తిరస్కరించబడిన పరిస్థితులు ఉండేవి. కానీ నేడు ఇందిరమ్మ ఇల్లు ఉండటం ఒక కుటుంబ గౌరవానికి ప్రతీకగా మారింది. గతంలో "పెళ్లి చేసి చూడు... ఇల్లు కట్టి చూడు..." అనే సామెత ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం ఆ సామెతకే కొత్త అర్థం తీసుకొచ్చింది. సొంతింటి నిర్మాణం ఇక ధనవంతులకే పరిమితం కాదని, పేద కుటుం బాల కల కూడా సాకారం అవుతుందని ఇందిరమ్మ ఇండ్లు నిరూపిస్తున్నాయి. ఇది కేవలం గృహనిర్మాణ పథకం మాత్రమే కాదు... పేదవాడి జీవితాన్ని మార్చే సామాజిక విప్లవం. భద్రమైన నివాసం, కుటుంబానికి గౌరవం, మహిళలకు రక్షణ, పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తూ పేదల జీవితాల్లో శాశ్వత మార్పుకు నాంది పలుకుతోంది. దశాబ్దాలుగా పేదవారి కలను నిజం చేసి, గుడిసెల్లో బతికిన కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించిన ఘనత నేడు ప్రజా ప్రభుత్వానికే దక్కుతోంది.

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశిస్తూ ముందుకు సాగుతున్నారు. గుడిసెలులేని తెలంగాణ నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్లు మైలురాయిగా నిలుస్తాయని పలుమార్లు స్పష్టం చేశారు.

**లబ్ధిదారుల మాటల్లో...**



రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగడ్డ పైలెట్ ప్రాజెక్టు గ్రామానికి చెందిన తడండ్ల సుజాత మాట్లాడుతూ, "మాది పూర్తిగా గిరిజన గ్రామం. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూశాం. మేము ఎప్పటికైనా సొంత ఇల్లు కట్టుకుంటామా అనే నిరాశలో ఉండేవాళ్లం. కానీ ప్రజా ప్రభుత్వం, మా స్థానిక మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల వ్యయంతో డబుల్ బెడ్‌రూమ్ తరహాలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం మా కుటుంబానికి ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇప్పుడు మా సొంతింటిలో గౌరవంగా జీవిస్తున్నాం" అని ఆనందం వ్యక్తం చేశారు.

గోవిందరావుపేట మండలానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు తాటి శిరీష మాట్లాడుతూ, "మాకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. సొంత ఇల్లు లేకపోవడం వల్ల వారి భవిష్యత్తుపై ఎప్పుడూ ఆందోళన ఉండేది. మేముంటున్న పాత ఇల్లు ఎప్పుడు కూలిపోతుందో అనే భయంతో పిల్లలతో రోజులు గడిపాం. ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో శాశ్వత నివాసంగా పక్కా ఇల్లు మంజూరు చేయడంతో ఇప్పుడు మా కుటుంబం సురక్షితంగా, సంతోషంగా జీవిస్తోంది. మా పిల్లల భవిష్యత్తుపై కూడా ధైర్యం వచ్చింది. ఈ అవకాశం కల్పించిన ప్రజా ప్రభుత్వానికి, మా మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు.

**"ప్రతి పేద కుటుంబానికి సొంతింటి హక్కు...**
**పేదవాడి ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ అసలు లక్ష్యం...**
**అదే ఇందిరమ్మ ఇండ్ల విజయగాథ..."**

## అగ్ని ప్రమాదాలు సభవించడానికి జీహెచ్ఎంసీ బాధ్యత కాదంటారా





**హైదరాబాద్, 13 జూలై 2026:**
హైదరాబాద్‌లో నియంత్రణలేని అక్రమ మరియు అనధికార నిర్మాణాల తీవ్ర పరిణామాలను తాజా అగ్నిప్రమా దాలు మరోసారి స్పష్టంగా చూపించాయి. ఇలాంటి ఉల్లంఘనలపై +నవీజ అధికారులు సమయానుకూలంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైనందున, నివాసితులు తీవ్రమైన ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుంధని మరింత స్పష్టమవుతోంది. అవినీతి వ్యతిరేక పోరాట సంఘం ప్రత్యేకంగా +నవీజ సర్కిల్-30, గోషామహల్‌పై ఆందోళన వ్యక్తము చేయబడ్డాయి. ఎ.అశీ.5-6-388....నగరి మార్కె ట్, ఖాన్ మార్కెట్ వెనుక, బేగం బజార్లో అక్కడ అనేక భవనాలు అనుమతించిన ప్రణాళికలకు విరుద్ధంగా, అనధి కార సెల్లార్లు మరియు అదనపు అంతస్తులతో నిర్మించ బడినట్లు ఆరోపణలు ఉన్నాయి. పునరావృత ఫిర్యాదులు వచ్చినప్పటికీ, సమర్థవంతమైన అమలు లేకపోవడం నివేదించబడుతోంది. ఇది స్థానిక అధికారుల పనితీరుపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇట్టి నిర్మాణాలు అగ్ని ప్రమాదాలకు మరియూ ఇతర ప్రమాదాలకు సంకేతం .భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు ఎవైనా సంభవిస్తే జీహెచ్ఎంసీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. సర్కిల్-30, గోషామహల్‌లోని నిర్మాణాలను +నవీజ కమిషనర్ స్వయంగా పరిశీలించి, భవన అనుమతులు, సెట్బ్యాక్‌లు, అగ్నిసురక్షా నిబంధనలు మరియు ఇతర చట్టబద్ధ నియమాలు పాటించబడాయా లేదా నిర్ధారించాలని కోరబడుతున్నారు. ఇలాంటి పరిశీలన ద్వారా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం లేదా విధి నిర్వహణలో లోపం ఏమైనా ఉందా అనే విషయం తేల్చుకోవచ్చు. ప్రజల భద్రతే అత్యున్నత ప్రాధాన్యంగా ఉండాలి. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడం, అలాగే అమలు వైఫల్యాలకు బాధ్యులైన అధికారులను జవాబుదారీగా నిలపడం భవిష్యత్‌లో ఇలాంటి విషాదాలను నివారించడానికి మరియు పౌర పరిపాలనపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి అత్యవసరం.

## పీహెచ్సీ కేంద్రాన్ని సి ఎచ్ సి కేంద్రంగా మార్చాలి

**జూలూరుపాడు**
సమస్యల నిలయంగా జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న పీహెచ్సీ సెంటర్ నిన్న సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు గారితో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2008లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మండలానికి పీహెచ్సీ సరిపోదు కచ్చితంగా ముప్పై పడకల ఆసుపత్రికి కావాలని ఆనాడు నిర్మాణం చేయడం జరిగింది. కానీ ఆనాటి ప్రభుత్వం ఆ ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించడానికి అనేక కొర్రీలు పెడితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటం చేయగా ఆనాడు ప్రారంభించడం జరిగింది కానీ నాటి నుండి నేటిదాకా ఆంధ్ర పాలకులపై తెలంగాణ పాలకులు వచ్చిన తెలంగాణ వచ్చి సుమారుగా 13 ఏళ్లు కావస్తున్న నేటికీ అది పిహెచ్సి గానే కొనసాగుతోంది అని అలాగే ఈ ప్రాంతానికి 30 పడకల ఆసుపత్రి అవసరమైన పీహెచ్సీ కి కావలసిన కనీస సిబ్బందిని కూడా నేడు ప్రభుత్వ పిహెచ్సి జూలూరుపాడు లో లేరని ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయని మెరుగైన వైద్యం కావాలంటే కొత్తగూడెం ఖమ్మం వెళ్లాల్సిన దుస్థితి ఉందని పాయిజన్ కేసులు ట్రీట్మెంట్ చేయడానికి పిఎస్సి లో కావలసిన పరికరాలు లేవని అలాగే ఈ మండలంలో 57 గ్రామాలు ప్రజలు ఈ పి ఎస్ సి కె తమ ఆరోగ్య సమస్యలతో వస్తా ఉన్నారని కానీ ఇక్కడికి వస్తే ప్రభుత్వం వైద్యం మీద నమ్మకాలు లేని పరిస్థితి ఎదురవుతుందని ఎందుకంటే మెరుగైన వైద్యం ఇక్కడ అందే పరిస్థితి లేదు అనేటువంటి భావంతో ఈ ప్రాంత ప్రజలు ఉన్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న పిహెచ్సి కేంద్రాన్ని సిఎస్సి గా అప్గ్రేడ్ చేయాలని తక్షణం పిఎస్సి కి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని జూలూరుపాడు మండల ప్రజానీకానికి మెరుగైన వైద్యం అందుబాటులోకి



తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు వలమళ్ళ చందర్రావు గార్లపాటి వెంకటి బోడ అభిమిత్ర రెడ్డి బోయిన గోవిందు తాటి పద్మ శాఖా కార్యదర్శులు ఎల్లంగి సీతారాములు సామ్య తోలెం సరస్వతి ఆనగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు